నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 01 మే 2024 పేజీలు 16

## వైసీపీ నేతల నుంచి రక్షణ కల్పించండి

- కర్నూలు ఇండిపెండెంట్ అభ్యర్థి ఎస్.ఇంతియాజ్


కర్నూలు ఇండిపెండెంట్ అభ్యర్థి ఎస్.ఇంతియాజ్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** వైఎస్సార్సీపీ నాయకుల నుంచి తనకు ప్రాణహాని ఉందని కర్నూలు నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థి ఎస్.ఇంతియాజ్ బాష ఒక ప్రకటనలో చెప్పారు. ఆదివారం రాత్రి 12 గంటల సమయంలో వైసీపీకి చెందిన ఉస్తాద్ మహబూబ్ అలీ, షేక్షాలు ఇద్దరూ గరీబ్ నగర్‌లోని తన ఇంటికి వచ్చి.. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ నుంచి తప్పుకోవాలని బెదిరించారని అన్నారు. నామినేషన్ విత్ డ్రా చేసుకొని కుటుంబంతో కలిసి ఊరు విడిచి వెళ్లిపోవాలని హెచ్చరించారని అన్నారు. సోమవారం ఉదయం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో వీరిద్దరిపై ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే అదే సమయంలో స్టేషన్‌కు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ బాష వచ్చి వారిద్దరితో మాట్లాడారని అన్నారు. గెలవక ముందే రౌడీలను ప్రోత్సహిస్తున్న వైసీపీ మిగతా 2లో

- అభివృద్ధి-సంక్షేమం.. వైసీపీ
- గత అభివృద్ధి ..టీడీపీ
- తొమ్మిది గ్యారెంటీలు.. కాంగ్రెస్
- ప్రచారంలో హెూరెత్తిన ప్రధాన పార్టీలు

## మేనిఫెస్టో ప్రధాన అజెండా

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**

సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీలు ఆయా పార్టీల మ్యానిఫెస్టోలను నమ్ముకున్నాయి. అధికార-ప్రతిపక్షాలకు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. పొలింగ్‌కు గడవు దగ్గర పడుతుండటంతో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. అధికార వైసీపీ సంక్షేమం, అభివృద్ధిని ప్రచారంలో ప్రస్థావిస్తుంది. ప్రతిపక్ష తెలుగుదేశం గత అభివృద్ధిని వివరిస్తుంది. కాంగ్రెస్ పార్టీ హాయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు చెబుతుంది. అధికార వైసీపీ నవతర్నాల ప్లస్‌ను మ్యానిఫెస్టోగా ప్రకటించింది. తెలుగుదేశం ప్రజా మ్యానిఫెస్టోను ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ 9 గ్యారెంటీలతో మ్యానిఫెస్టోను విడుదల చేసింది. నంద్యాల జిల్లాలో నంద్యాల, ఆళ్ళగడ్డ, బనగానపల్లె, నందికొట్కూరు, డోన్, శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గాల్లో ప్రధాన పక్షాలైన వైసీపీ, టీడీపీ, కాంగ్రెస్ అభ్యర్థులు బరిలో ఉన్నారు.తెలుగుదేశం, బీజేపీ, జనసేనలు కూటమిగా ఎన్నికల బరిలో దిగాయి. కాంగ్రెస్ పార్టీ వామపక్షాలను కలుపుకొని ఎన్నికల్లో పోటీకి దిగింది. వైసీపీ ఒంటరిగా పోటీ చేస్తుంది. పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ పాణ్యం సీటును సిపిఎంకు కేటాయించింది. నామినేషన్ల ఉపసంహరణ ముగియడంతో జిల్లాలో నంద్యాల పార్లమెంట్‌లో 31 మంది, నంద్యాల అసెంబ్లీలో 28 మంది, నందికొట్కూరులో 18, బనగానపల్లెలో 28, ఆళ్ళగడ్డలో 18, శ్రీశైలంలో18, డోన్‌లో16 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ప్రతి నియోజకవర్గానికి రెండు ఇవిఎంలు తప్పని సరి అయ్యాయి. నంద్యాల పార్లమెంట్‌కు రెండు ఇవిఎంలు ఉండనున్నాయి. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. ప్రజా మ్యానిఫెస్టోను పొత్తు కూటమిని ప్రజల్లోకి తీసుకొని వెళ్లెందుకు సర్వ శక్తులను ఒడ్డుతుంది. వైసీపీ నవరత్నాల ప్లస్‌తో ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా ప్రత్యేక హోదాను ప్రచారం చేస్తుంది. ప్రధాన పార్టీలు రైతులకు, వృద్ధులకు, దివ్యాంగులకు, విద్యార్థులకు,వాలంటీర్లతోపాటు మహిళల పథకాలకు అధిక ప్రాధాన్యతను కల్పించాయి. టీడీపీ డిఎస్సీపై మొదటి సంతకం చేపట్టనున్నట్లు ప్రకటించింది. టీడీపీ అమలుకు అవకాశం లేని పథకాలతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని వైసీపీ ఆరోపిస్తుంది. నియమ నిబంధనల పేరుతో నవరత్నాల్లో భారీగా కోతలు విధించిన వైసీపీ ఆవే పథకాలను కొనసాగిస్తూ ప్లస్ అని మిగతా 2లో

ఎన్నికలకు సంబంధించిన అన్ని ప్రొసీజర్ల మీద

## అవగాహన ఉండాలి

- కర్నూలు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి డా జి.సృజన



**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** అభ్యర్థులకు ఎన్నికలకు సంబంధించిన అన్ని ప్రొసీజర్ల మీద అవగాహన ఉండాలని కర్నూలుపార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిజిల్లాకలెక్టర్ డా జి.సృజన మిగతా 2లో



## సంక్షేమాభివృద్ధి సాధకుడు జగనన్న

- మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందాం
- ఎమ్మిగనూరు ప్రాంతం సస్యశ్యామలం చేద్దాం
- ఎమ్మిగనూరు మండలంలో జోరుగా బుట్టా ప్రచారం


2లో
మాట్లాడుతున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుకా

హోం ఓటింగ్ ప్రక్రియను

## పకడ్బందీగా నిర్వహించండి

- మైక్రో అబ్జర్వర్లను ఆదేశించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు


మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీనివాసులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో వృద్ధులకు, దివ్యాంగులకు కల్పించిన హోం ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మైక్రో అబ్జర్వర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో హోం ఓటింగ్ ప్రక్రియపై మైక్రో అబ్జర్వర్లతో మిగతా 2లో

- 16వ వార్డు స్వామిరెడ్డి నగర్లో టి.జి భరత్ భరోసా యాత్ర
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లు దాటితే రూ.4 వేలు పెన్షన్
- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్

టిడిపి అధికారంలోకి వస్తేనే

## ప్రజలకు భరోసా

**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనేప్రజలకు భరోసా ఉంటుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50ఏళ్లు దాటితే రూ.4 వేలు పెన్షన్ ఇస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టిజి భరత్ అన్నారు. నగరంలోని 16వ వార్డు పరిధిలోని స్వామిరెడ్డి నగర్లో ఆయన టి.జి భరత్ భరోసా యాత్ర పేరుతో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు. దివ్యాంగుల పింఛన్ 6వేలకు పెంచుతున్నామని, వంద శాతం అంగవైకల్యం ఉంటే రూ15వేలుఅందిస్తామన్నారు.ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటు వేయాలన్నారు.ప్రతి పేద కుటుంబాన్ని సంపన్నులుగా మిగతా 2లో


ప్రచారంలో ప్రజలతో మాట్లాడుతున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ.భరత్

# వైసీపీ నేతల నుంచి రక్షణ కల్పించండి

(మొదటి పేజి తరువాయి)

నేతలు.. గెలిచిన తరువాత సామాన్యులను బతకినిస్తారా అని ఆందోళన వ్యక్తం చేశారు. తనకు, తన కుటుంబానికి ఉస్తాద్ మహబూబ్ అలీ, షేక్షా నుంచి ప్రాణహాని ఉందని.. తమకు ఏమైనా జరిగితే వీరిద్దరే పూర్తి బాధ్యత అన్నారు. తమకు పోలీసులు రక్షణ కల్పించాలని ఆయన కోరారు.

# మేనిఫెస్టో ప్రధాన అజెండా

(మొదటి పేజి తరువాయి)

ప్రజలు నమ్మరని టీడీపీ ఆరోపిస్తుంది. రాష్ట్ర విభజన తర్వాత గత రెండు ఎన్నికల్లో రాష్ట్రంలో కాతా తెరవని కాంగ్రెస్ వైఎస్ షర్మిళ రాకతో సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీలో ప్రవేశించాలని ప్రయత్నిస్తుంది. గత ఎన్నికల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాను వైసీపీ క్లీన్ స్వీప్ చేసిన విషయం పాఠకులకు విధితమే. సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కర్నూలు జిల్లాను కైవసం చేసుకునేందుకు తెలుగుదేశం అస్త్ర శస్త్రాలను సిద్ధం చేసింది. వైసీపీ అధినేత సిద్ధం పేరుతో నంద్యాల జిల్లాలో పర్యటించారు. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజా గళంతో నంద్యాల జిల్లాలో పర్యటించారు. తాజాగా చంద్రబాబు ఉమ్మడి కర్నూలు జిల్లాలో రెండవ విడత పర్యటనను పూర్తి చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమరభేరి పేరుతో కర్నూలు, నంద్యాల పర్యటనలు ఖరారయ్యాయి. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి రెండవ విడత నంద్యాల జిల్లాలో పర్యటిస్తారని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చీఫ్ వైఎస్ షర్మిళ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎపి న్యాయ పేరుతో యాత్రను చేపట్టారు. గతంతో పోలిస్తే కాంగ్రెస్ సభలకు ప్రజలు హాజరు అవుతుండటంతో ఆ పార్టీ శ్రేణుల్లో రెట్టించిన ఉత్సాహం కనిపిస్తుంది. ప్రధాన పార్టీలు మ్యానిఫెస్టోపై కోటి ఆశలను పెట్టుకున్నాయి. ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు హామీలను గుప్పిస్తున్నారు. ఎన్నికల్లో ప్రధాన పార్టీలలో టిక్కెట్లను ఆశించి దక్కని నేతలు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీని ఎంచుకొని ఎన్నికల బరిలోకి దిగారు. మొత్తం మీద పోలింగ్‌కు రోజులు దగ్గర పడుతుండటంతో గ్రామాలు, వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల్లోనే అభ్యర్థులు కనిపిస్తున్నారు.

# టిడిపి అధికారంలోకి వస్తేనే ప్రజలకు భరోసా

(మొదటి పేజి తరువాయి)



మార్చేందుకు తమ తెలుగుదేశం ప్రభుత్వంలో కృషి చేస్తామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఎక్కడా నీటి ఎద్దడి లేకుండా ప్రతి ఇంటికీ త్రాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. చిన్న మధ్య తరహా పరిశ్రమలకు రూ. 10 లక్షల సబ్సిడీ ఇస్తామని చెప్పారు. యువతకు ప్రతి సంవత్సరం 4 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. కర్నూల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే స్థానికంగా కొత్త పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు తప్పకుండా కృషి చేస్తానని యువతకు భరోసా ఇచ్చారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు తాను ముందుంటానన్నారు. ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చి భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఇక అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే కర్నూల్లో తాను ఎమ్మెల్యేగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులకు ఇళ్లు, ఇళ్ల పట్టాలు అందించే బాధ్యత తాను తీసుకుంటానని భరత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, సీనియర్ నేతలు రామాంజనేయులు, బాబ్జి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఓటరు స్లిప్పులు పంపిణీ

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండలంలోని భోజనం వివిధ గ్రామాలతో పాటు పట్టణంలో ఓటరు స్లిప్పుల పంపిణీ కార్య క్రమాన్ని మంగళవారం చేప ట్టారు. పట్టణంలోని వార్డుల్లో బూతుల వారిగా తిరిగి ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు. 1 121 స్లిక్లను బిఎల్ఓ వెంకట రామిరెడ్డి పంపిణీ చేశారు సార్వత్రిక ఎన్నికల్లో వారివారి వారి ఓటు హక్కును వినియో గించుకునేందుకు స్లిప్పులను పంపిణీ చేసినట్లు బిఎల్ఓలు తెలియజేశారు.



# సంక్షేమాభివృద్ధి సాధకుడు జగనన్న

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రం విడిపోయ్యాక మొదటి సారిగా అవకాశం ఇస్తే చంద్రబాబు అందించిన పాలన, రెండవ సారి అవకాశం అందుకున్న జగనన్న పాలకు తేడాలు గమనించండి.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగనన్నకు చంద్రబాబు అపద్దాల పాలనకు ఉన్న వ్యత్యాసం గమనించండి .. కరోనా కష్టాలు ఎదురైనా ఎక్కడా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలుపకుండా ఆదుకున్నారు అలాంటి సంక్షేమాభివృద్ధి సాదకుడు జగనన్న మరో మారు ముఖ్యమంత్రి అయితే మన రాష్ట్రములో పేదరికం నిర్మూలన దశగా ముందుకు పోతుందని ఎమ్మిగనూరు వైకాపా అభ్యర్థి బుట్టా రేణుక , బిఆర్ బసిరెడ్డి, ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మిగనూరు మండలంలోని గువ్వలదొడ్డి, పెసలదిన్నె, గార్లదిన్నె, ఎస్. నాగులాపురం, మాస్మాన్‌దొడ్డి, మసీదపురం, గ్రామాల్లో రోడ్డుషో నిర్వహించి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు 2014 ఎన్నికల ముందు రైతు రుణమాఫీ అన్నారు ఇచ్చారా.. అక్కచెల్లెమ్మలకు రుణ మాఫీ అన్నారు ఇచ్చారా.. ఇంటికో ఉద్యోగం అన్నారు ఇచ్చారా.. లేదా నిరుద్యోగ బృతి అన్నారు ఇచ్చారా.. చివర ఆరు నెలులు మాత్రం ఏదో ప్రజలకు మంచి చేస్తున్నట్లు నటిస్తారు తప్ప 600 హామీలు ఎక్కడ అమలు చేశారు ఒక్కసారి ఆలోచించండి జగనన్న పేదలను ఆదుకునేందుకు నవరత్నాలు అన్నారు తూచా తప్పకుండా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారు అలాంటి పాలకే పట్టం కట్టండి ఎమ్మిగనూరు అభివృద్ధికై బాటలు వెయ్యండి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**భారీగా వలసలు.. మాజీ కౌన్సిలర్ హరిప్రసాద్‌రెడ్డి చేరిక, కె.కెట, పిల్లి గుండ్ల, వెంకటాపుం కాలనీ వాసులు వైకాపా తీర్థం :** ఎమ్మిగనూరు నియోజక వర్గంలో వైకాపా తీర్థం చాలా మంది తీసుకున్నారు బుట్టా రేణుక సమక్షంలో మాజీ కౌన్సిలర్ హరిప్రసాద్‌రెడ్డి వెంట దాదాపు రెడ్డి సామాజిక వార్గానికి చెందిన 25 కుటుంబాలు, కన కవీడు పేట నుంది గౌడ , బలిజ సామాజిక వర్గం నుంది 80 కుటుంబాలు, పిల్లిగుండ్ల నుండి 150 కుటుంబాలు, పట్టణంలో 4, 17, 33 వార్డుల నుండి 300 మంది వైకాపాలో చేరారు.. బుట్టా రేణుకమ్మ గెలుపు లక్ష్యంగా ముందుకుపోతాం.. జగనన్న సంక్షేమమే మమ్ములను ఆకర్షించందన్నారు. మీకు నా అండదండలు ఎల్లవేళలా ఉంటాయని బుట్టారేణుక పార్టీలో చేరిన వారికి బరోసానిచ్చారు.

# ఎన్నికలకు సంబంధించిన అన్ని ప్రొసీజర్ల మీద అవగాహన ఉండాలి

(మొదటి పేజి తరువాయి)

సూచించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ బరిలో ఉన్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ డా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుర్తింపు పొందిన పార్టీలు, రిజిస్టర్ అయిన పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులందరూ కలిపి కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ బరిలో 19 మంది ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించి ఎప్పటికప్పుడు కొత్తగా వచ్చిన నియమాలను, సూచనలను వాట్సాప్ గ్రూప్‌లో పోస్ట్ చేయడంతో పాటు రానున్న రోజుల్లో ఏదైనా సమావేశాలు నిర్వహించుకోవాలనుకుంటే సంబంధిత షెడ్యూల్స్ కూడా వాట్సాప్ గ్రూప్ ద్వారా తెలియజేస్తామన్నారు. అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజే ఎటువంటి నియమాలు వర్తిస్తాయని తెలిపే హ్యాండ్ బుక్‌ను ఇవ్వడం జరిగిందని, ఆ హ్యాండ్ బుక్ లో మొట్టమొదటిగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కి సంబంధించిన నియమాలను, ఎక్స్పెండిచర్‌కి సంబంధించిన నియమాలను చదువుకోవాలని, మరి ముఖ్యంగా ఎక్స్పెండిచర్‌కి సంబంధించిన నియమాలను జాగ్రత్తగా, బాధ్యతగా చూసుకోవాల్సిన అవసరం ఉందని ఎందుకంటే ఎక్కడ ఎంత ఖర్చు పెట్టారు, దాని అకౌంట్ ఏ విధంగా చూపిస్తున్నారు, సరిగా మెయింటైన్ చేయకపోతే దాని వల్ల జరిగే పర్యవసనాలు తీవ్రంగా ఉంటాయి కాబట్టి జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రచారం, ర్యాలీలు, డోర్ టు డోర్ క్యాంపెయిన్, సమావేశాలు నిర్వహించు కొనుటకు తప్పకుండా 48 గంటలే ముందే సువిధ పోర్టల్‌లో ముందస్తు అనుమతులు కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ముందస్తు అనుమతులు తీసుకోకుండా ఎటువంటి సమావేశాలు నిర్వహించుకో కూడదన్నారు. కర్నూలు పార్లమెంట్ కు అవసరమయ్యే బ్యాలెట్ యూనిట్లు రేపు బెంగళూర్ నుండి రానున్నాయని వచ్చిన వెంటనే వాటిని చెక్ చేసుకొని తర్వాత ర్యాండమైజేషన్ చేసి వాటిని కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మే 1 వ తేది ఉదయం 10 గంటలకు అన్ని రిటర్నింగ్ అధికారుల అధ్వర్యంలో ఈవిఎమ్ రెండవ ర్యాండమైజేషన్ జరగనుందని, ఇప్పటివరకు నియోజకవర్గాలకు కేటాయించిన మెషీన్ లు రేపు జరగనున్న రెండవ ర్యాండమైజేషన్‌తో పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరుగుతుందని, సంబంధిత ప్రక్రియకు హాజరు కావాలని అభ్యర్థులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## హోం ఓటింగ్ ప్రక్రియను
# పకడ్బందీగా నిర్వహించండి

(మొదటి పేజి తరువాయి)

సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 15,509 విభిన్న ప్రతిభావంతులు, 5వేల మంది 85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లు ఉన్నారన్నారు. ఇంటి వద్దనే ఓటువేసే హక్కును ఎన్నికల కమిషన్ కల్పించిన నేపథ్యంలో హోం ఓటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు 45మంది మైక్రో అబ్జర్వర్లను నియోజకవర్గాలకు కేటాయించామన్నారు. హోం ఓటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఓటింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, సూక్ష్మ పరిశీలకులు పాల్గొన్నారు.

**నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు - జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు :** లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో భాగంగా నోటాతో కలిపి అభ్యర్థుల సంఖ్య 17 నుంచి 32లోపు ఉంటే రెండు బ్యాలెట్ యూనిట్లు అవసరమవుతాయని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో పోలింగ్ నిర్వహణకు అవసరమయ్యే బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు విషయంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ ఎ.పద్మజ, కాంగ్రెస్ పార్టీ తరుపున సయ్యద్ రియాజ్ బాష, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు శివరామ్ కృష్ణ, ప్రసాద్ రెడ్డి, బీజేపీ పార్టీ తరుపున నాగ శివ సాయి సందీప్, సీపీఐ (ఎం) పార్టీ తరుపున పూల నరసింహులు, బీఎస్పీ పార్టీ తరుపున కుట్టు శ్రీనివాసులు ఎస్డీపీఐ తరుపున ఎస్ ఎం హనీఫ్ తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ సోమవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత నంద్యాల పార్లమెంట్ 31, నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం 18, బనగానపల్లె అసెంబ్లీ నియోజకవర్గం 28, ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం 18, శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం 18, నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం 28, డోన్ అసెంబ్లీ నియోజకవర్గం 16 మంది అభ్యర్థుల ఎన్నికల బరిలో నిలిచారన్నారు. పోలింగ్ నిర్వహణలో భాగంగా బ్యాలెట్ యూనిట్‌లో నోటాతో కలిపి అభ్యర్థుల సంఖ్య 17కు మించితే అదనపు బ్యాలెట్ యూనిట్ వినియోగించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు 6 అసెంబ్లీ సెగ్మెంట్లలో అభ్యర్థులు లెక్కకు మించి ఉండడంతో అదనపు బ్యాలెట్ యూనిట్లను అమర్చి పోలింగ్ నిర్వహించాల్సిన పరిస్థితి ఉందన్నారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నంద్యాల పట్టణంలోని టెక్కె మార్కెట్ యార్డులో ఉన్న స్ట్రాంగ్ రూంలో భద్రపరచి నిలువ ఉన్న 245 బ్యాలెట్ యూనిట్లను డోన్ అసెంబ్లీ నియోజకవర్గానికి తరలించే ప్రక్రియలో పాల్గొని అధికారులకు నిర్దేశం చేశారు. మరో 3,325 బ్యాలెట్ యూనిట్ల బెంగుళూరు నుండి తెప్పిస్తున్నామని వాటిని బెల్ ఇంజనీర్లతో ఎఫ్ఎస్‌సి చేయించి సంబంధిత నియోజక వర్గాలకు చేరవేస్తామని కలెక్టర్ వివరించారు.



టెక్కె మార్కెట్ యార్డులో స్టాంగ్ రూమ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

# మీనాక్షినాయుడు సమక్షంలో టీడీపీలోకి చేరికలు



మీనాక్షినాయుడు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

**ఆదోనిటౌన్, మేజర్‌న్యూస్:** ఆదోని నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు వైసీపీ నుంచి టిడిపి పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఆదోని పట్టణం 10వ వార్డు మాజీ కౌన్సిలర్ దస్తగిరితో సహా వైసీపీకి చెందిన 10 కుటుంబాలు మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు సమక్షంలో మంగళవారం టిడిపి పార్టీలో చేరారు. అదేవిధంగా ఆదోని మండలం జాలమంచి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు దండు శ్రీరాములుతో సహా దాదాపు 10 కుటుంబాలు మీనాక్షినాయుడు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు ఆధ్వర్యంలో టిడిపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పట్టణంలోని స్థానిక మీనాక్షినాయుడు నివాసంలో వీరందరూ వైసీపీ పార్టీ నుంచి టీడీపీ పార్టీలోకి మారారు. పార్టీలో చేరినవారికి మీనాక్షినాయుడు కండువాకప్పి వారిని పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో నాగరాజు, ఎన్ వెంకటేష్, హనుమంతు, శ్రీరాములు, నారాయణ, వెంకన్న, శేషగిరి రంగయ్య, గోపాల్, బసవల్లి ఈరన్న, మల్లయ్యలు ఉన్నారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా ఎన్డీఏ అభ్యర్థి పార్థసారథి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మి సలీంలు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో జాలమంచి తెలుగుదేశం పార్టీ నాయకులు గోవిందు, బంగారయ్య, హుసేని, రామాంజిని తదితరులు పాల్గొన్నారు.


यूनियन बैंक Union Bank of India

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**ఆత్మకూరు శాఖ (00261)**

నెం.466/ఏ, రహమత్ నగర్, ఎం.ఆర్.ఓ. కార్యాలయం ఎదుట, కె.జి.రోడ్డు, ఆత్మకూరు

స్వాధీనత ప్రకటన {సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(1)} (స్థిరాస్తి నిమిత్తం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 3తో చదవబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ మునుపటి ఆంధ్రాబ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా **ఆత్మకూరు** శాఖ అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **15-02-2024** తేదీ గల డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి 60రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం: రూ. **3,26,384.70** (మూడు లక్షల ఇరవైఆరు వేల మూడు వందల ఎనభైనాలుగు రూపాయల డెబ్బయి పైసలు) చెల్లించ వల్సిందిగా

1) దరఖాస్తుదారు: శ్రీ బలంటీగారి అక్రమ్ బాషా తండ్రి: బలంటీగారి షఫీవుల్లా, డి.నెం. 17-2/8/3, కిషన్ సింగ్ వీధి, కొత్తపేట, ఆత్మకూరు, నంద్యాల జిల్లా, ఆం.ప్ర. 518422. 2) సహ-దరఖాస్తుదారు: శ్రీ బలంటీగారి షఫీవుల్లా, డి.నెం. 17-2/8/3, కిషన్ సింగ్ వీధి, కొత్తపేట, ఆత్మకూరు, నంద్యాల జిల్లా, ఆం.ప్ర. 518422. 3) కో-ఆబ్లిగెంట్ : శ్రీ బలంటీగారి ఇబ్రహీం, డి.నెం. 17-2-12, కిషన్ సింగ్ వీధి, కొత్తపేట, ఆత్మకూరు, నంద్యాల జిల్లా, ఆం.ప్ర. 518422.

చనిపోయిన శ్రీ బలంటీగారి అక్రమ్ బాషా యొక్క ఎస్టేట్ దిగువ వారిచే ప్రాతినిధ్యం వహించబడుచున్నది. 1) శ్రీమతి బలంటీగారి ఫిరోజ్ బీ (భార్య) భర్త: కీ.శే. శ్రీ బలంటీగారి అక్రమ్ బాషా, డి.నెం. 17-2/8/3, కిషన్ సింగ్ వీధి, కొత్తపేట, ఆత్మకూరు, నంద్యాల జిల్లా, ఆం.ప్ర. 518422. 2) Ms. బలంటీగారి సోమియా (కుమార్తె) తండ్రి: కీ.శే. శ్రీ బలంటీగారి అక్రమ్ బాషా, డి.నెం. 17-2/8/3, కిషన్ సింగ్ వీధి, కొత్తపేట, ఆత్మకూరు, నంద్యాల జిల్లా, ఆం.ప్ర. 518422. 3) శ్రీ బలంటీగారి ఆదిల్ (కుమారుడు) తండ్రి: కీ.శే. శ్రీ బలంటీగారి అక్రమ్ బాషా, డి.నెం. 17-2/8/3, కిషన్ సింగ్ వీధి, కొత్తపేట, ఆత్మకూరు, నంద్యాల జిల్లా, ఆం.ప్ర. 518422 లను/వారిని కోరారు.

రుణగ్రహీత సదరుమొత్తం వెనుకకు చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్8తో చదవబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొన్న ఆస్తిని దిగువ సంతకం దారు **26-04-2024వ** తేదీన స్వాధీనం చేసుకున్నారని ఇందుమూలంగా రుణగ్రహీతలకు నోటీసు ద్వారా ప్రజానీకానికి సాధారణంగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో వ్యవహరించరాదనియూ, ఆస్తులతో జరిపే ఏ వ్యవహారాలైనా రుణ గ్రహీతల నుండి బకాయి ఉన్న మొత్తం రూ. **3,26,384.70** (మూడు లక్షల ఇరవైఆరు వేల మూడు వందల ఎనభైనాలుగు రూపాయల డెబ్బయి పైసలు), మరియు దానిపైన వడ్డీ రాబట్టుకొనుట కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఆత్మకూరు** శాఖ హక్కుకు లోబడి ఉంటాయని రుణ గ్రహీతలను ప్రత్యేకించి, ప్రజానీకాన్ని సాధారణంగా ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునేందుకు లభ్యమగు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్(8)లోని ఏర్పాట్లను గమనించ వలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి వివరాలు:** ప్రాథమిక / కొల్లెటరల్ సెక్యూరిటీలు : ఆత్మకూరు, కొత్తపేట, సర్వే నెం. 459లో డి.నెం. 17-2/8/3 వద్ద 216.33 చ.గజాల విస్తీర్ణం గల నివాసపు భూమి మరియు భవనము ఆస్తి యావత్తు. ఆస్తి హద్దులు: తూర్పు: రాస్తా, పశ్చిమం: ఉస్మాన్ స్థలము, ఉత్తరం: ఏ.అహ్మద్ హుస్సేన్ స్థలము, దక్షిణం: ఏ.పెద్ద అహ్మద్ హుస్సేన్ స్థలము.

తేదీ:**26-04-2024,** స్థలము:కర్నూలు. అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా


ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయలేని

## చంద్రబాబును నమ్మకండి..

నాగిని రవి సింగారెడ్డి

**నంద్యాల ,మేజర్ న్యూస్ :** 2014 ఎన్నికలలో టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టో అమలు చేయలేని విశ్వసనీయత లేని చంద్రబాబు నాయుడును ప్రజలు నమ్మవద్దని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం సాయంత్రం నంద్యాల పట్టణంలోని ఆరవ వార్డులో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ పురందర కుమార్, మా జీ కౌన్సిలర్ భీమనపల్లి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడపగడపకు వెళ్లి వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి మరియు నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాల గురించి వివరిస్తూ ఎన్నికల కరపత్రాలను ప్రజలకు అందజేసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.వైఎస్ఆర్సిపి నాయకులు సురేందర్, రవి,రమీజా, నాగేష్,చంద్ర, నారాయణ, మరియమ్మ, అలీ, ఆరిఫ్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# గ్రామ మాజీ వాలంటీర్ పై వైసిపి కార్యకర్తలు దాడీ

త్రాగునీటి విషయంలో కార్యకర్తల మధ్య ఘర్షణ

నేతల సాక్షిగా కొట్టుకున్న వైసిపి కార్యకర్తలు

ఇరువర్గాల వారిని సర్ధిచెప్పి పంపించిన నేతలు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్న తుంభళం గ్రామంలో గతకాలంగా వైసిపి లో రెండు వర్గాలు మధ్య తీవ్ర విభేదాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మంగళవారం చిన్న తుంభళం గ్రామంలో మంత్రాలయం నియోజకవర్గం వైసిపి అభ్యర్థి వై. బాలనాగిరెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి తనయుడు వై. ప్రదీప్ రెడ్డి తోపాటు మండల వైసిపి నాయకులు కూడా హాజరయ్యారు అయితే స్థానిక ఎస్సీ కాలనీలో వీరుఎన్నికల.ప్రచారం నిర్వహిస్తుండగాఅదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు కెపి ఎల్లప్ప ముఖ్య అనుచరుడైన గ్రామ వాలంటీర్లు బ్రహ్మయ్య పైఎస్సీకాలనికి చెందిన కొంతమంది యువకులు దాడీకి దిగారు. దీంతో అక్కడ ఒకరి నోకరు తోపు కోవడం వల్ల అక్కడ ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. ఎస్సీ కాలనీ వాసులకు ఫిల్టర్ తాగునీరు ఇవ్వకుండా కొంత మందికి మాత్రమే ఇవ్వడంపై ఆగ్రహించిన కొంత మంది యువకులు బ్రహ్మయ్యను నిలదీశారు. కెపి ఎల్లప్ప బ్రహ్మయ్యను అడ్డుపెట్టుకొని వైసిపిలో డ్రామాలు ఆడుతున్నాడని అతని వల్ల పార్టీకి నష్టం తప్పా ఎలాంటి లాభం లేదని వారు అన్నారు. అంతేకాకుండా ఎల్లప్ప ఎస్సీకాలని వాసులకు మంచి నీళ్లు ఇవ్వకుండా అడ్డుపడుతున్నాడని కాలనీలోని యువకులు ఆరోపించారు. తమకు అన్యాయం జరిగినందువలనేఎల్లప్పను నిలదీయడం జరిగిందన్నారు. అంతకంటే మాకు ఎమి లేదన్నారు. అలాగే ఎస్సీ కాలనీ యువకులు తనపై దాడి చేయడం వల్ల తన గొంతులో ఉన్న బంగారు గొలుసు సగం గొంతులో ఉండగా మిగిలిన బంగారు గొలుసు పెనుగులాటలో ఎవరు తీసుకున్నారో తనకు తెలియదని మాజీ వాలంటీర్ బ్రహ్మయ్య విలేకరుల ముందు ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి. మండల వైసిపి కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి. గ్రామ నాయకులు జోక్యం కల్పించుకొని ఇరు వర్గాల వారికి నచ్చ చెప్పి అక్కడి నుండి పంపించారు.

## సంక్షేమం,అభివృద్ధి పథకాలే వైసిపి అభ్యర్థిలను గెలిపిస్తాయి..

రాష్ట్ర వైసిపి యువనాయకులు వై. ప్రదీప్ రెడ్డి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ. ఆభివృద్ధి పథకాలే తమ వైసిపి జిల్లా ఎంపి అభ్యర్థిగా బివిరామయ్యను. మంత్రాలయం నియోజక వర్గం వైసిపి అభ్యర్థిగా వై. బాలనాగిరెడ్డి ఫ్యాన్ గుర్తు కే మీఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర వైసిపియువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి. వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్దకడుబూరు మండల పరిధిలోని చిన్న తుంభళం గ్రామంలో వైసిపి అభ్యర్థి వై. బాలనాగిరెడ్డి కి మద్దతుగా వారు ఎన్నికల ప్రచారంలో పాల్గొని గ్రామంలో గడపగడపకు వెళ్లి జగనన్న చేసిన సంక్షేమ పథకాలు చూసి వై. బాలనాగిరెడ్డి ఫ్యాన్ గుర్తు కే మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని వారు ఓటర్లను కోరారు. అలాగే మళ్ళీ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి గా అయితే మరిన్ని సంక్షేమ పథకాలు మనకు వస్తాయన్నారు. అక్కా. అవ్వ. తాత. చెల్లి. తమ్ముడు మీరు మాత్రం ఓటు వేసే సమయంలో బాగా ఆలోచించి వై. బాలనాగిరెడ్డి ఫ్యాన్ గుర్తు కే మీఓటు వేయాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచార ఈకార్యక్రమంలో వైసిపి మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి. నరవరాజశేఖర్ రెడ్డి. రఘురామ్. నవీన్ రెడ్డి. జామ్ మూకన్న. జామ్అంజినయ్య. ముక్కరన్న. అర్లప్ప. గ్రామ వైకాపా నాయకులు బాపురం హనుమంత రెడ్డి. డీలర్ కడుబూరి .బోయలక్ష్మన్న. మాలవీరేష్. మాజీ ఎంపిటిసి ఎల్లప్ప. బ్రహ్మయ్య. బోడ్డన్న. తెలుగు వీరేష్. యోహాను.బోయ ఉశేని. మహదేవ్. భీమన్న శరణు. తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు చూసి ఓటేయండి..డాక్టర్ సుధీర్ ధార

**పాములపాడు మేజర్ న్యూస్ :** సంక్షేమ పథకాలు చూసి ఓట్లు వేయాలని డాక్టర్ సుధీర్ ధార అన్నారు మంగళవారం నాడు మండల పరిధిలోని వేంపెంట గ్రామంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు రూపొందించారని గుర్తు చేశారు సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే తప్పనిసరిగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు .వైసిపిమండల అధ్యక్షుడు రామలింగేశ్వరెడ్డి, ప్రధాన కార్యదర్శి మధు సూదన్ రావు, కన్వీనర్ టి ఎన్ ఆర్ నాగరాజు సర్పంచులు చింతల నారాయణ, కోట్ల చం ద్రారెడ్డి, వరప్రసాద్, నాయకులు జబర్, బాలు నాయక్, మాలిక్, బంగారం, రమణారెడ్డి, పాల్గొన్నారు.



అమ్మ నాయకురాలు కాదు..

# మీ సేవకురాలు

**పత్తికొండ నియోజకవర్గం వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి**

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ నాయకురాలు కాదని, నియోజకవర్గ ప్రజల సేవకురాలు అని ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ తనయుడు పత్తికొండ నియోజకవర్గం వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పిక్కినివానిపల్లి, తిమ్మాపురం, చిన్నకొలుములపల్లె గ్రామాలలో నియోజకవర్గ యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి గ్రామాలలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డి, సచివాలయాలు, గృహసారథుల చైర్మన్ దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంగాటి రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 2019 నుండి నేటి వరకు నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో చర్చించి పత్తికొండ నియోజకవర్గ ప్రజలకు ఒక సేవకురాలిగా కంగాటి శ్రీదేవమ్మ సేవలు అందించిందన్నారు. కావున త్వరలో జరగబోయే ఎన్నికలలో కంగాటి శ్రీదేవమ్మను మరోసారి గెలిపించుకొని అభివృద్ధికి అండగా నిలవాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాలాపురం గ్రామ వైకాపా నాయకులు, జడ్పిటిసి సుంకన్న, మండల వైకాపా నాయకులు కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి, వెల్దుర్తి వైకాపా పట్టణ కన్వీనర్ వెంకట్‌నాయుడు, రామళ్ళకోట మందుల షాపు శ్రీనివాసులు, రాధాకృష్ణారెడ్డి, పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, కృష్ణాపురం ఎల్లస్వామి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అమ్మను గెలిపించాలని ప్రజలను కోరుతున్న కంగాటి రామ్మోహన్‌రెడ్డి

సూర్య
బుధవారం | 01 మే 2024

# పేద వర్గాల సంక్షేమం జగనన్నతో సాధ్యం

**వైసీపీ తరపున ప్రచారం నిర్వహించిన వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగులనాని,ఎంపీ అభ్యర్థి పోచా**


ప్రచారం చేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పేద ప్రజలు సంతోషంగా ఉండాలంటే మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని వైగాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని అన్నారు. మంగళవారం ఉయ్యాలవాడ మండలంలో ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్ షోలో ఎమ్మెల్యే అభ్యర్థి గంగులనాని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి సంక్షేమం మన రాష్ట్రంలో జరిగిందని పేద వర్గాల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని, అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఓటర్లను కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నన్ను, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని ఆశీర్వదించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. వైకాపా ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో మరోసారి వైకాపా గెలుస్తుందని అన్నారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి మరోసారి మమ్ములను ఆశీర్వదించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పెద్దమ్మనూరు, కాకరవాడ, ఆర్ జంబులదిన్నె తదితర గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఈ ప్రచార కార్యక్రమంలో ఉయ్యాలవాడ మండల వైకాపా నాయకులు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, గోపవరం నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి షాక్.. టీడీపీలోకి భారీగా చేరికలు..

**బీవీ సమక్షంలో 400 కుటుంబాల చేరిక**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఎన్నికలు సరిగ్గా 12రోజులే మిగిలున్నాయి. అయితే ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని వైసీపీ కార్యకర్తలు వైసీపీ పార్టీకి షాకులు మీద షాకులు ఇస్తున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి, బీవీ జయనాగేశ్వరరెడ్డి పైన నమ్మకం ఉంచుతున్నారు. బీవీ గెలిస్తేనే ఎమ్మిగనూరు గెలుస్తుందన్న నమ్మకం నియోజకవర్గ ప్రజల్లో నెలకొంది. అందులో భాగంగానే మంగళవారం నియోజకవర్గంలోని ఎమ్మిగనూరు మండలం మల్కాపురం, సిరాల్ దొడ్డి గ్రామాలనుంచి 120 కుటుంబాలు.. గోనెగండ్ల మండలం పిల్లిగుండ్ల, బైలుప్పుల, ఎనకండ్ల, పెద్ద మర్రివీడు గ్రామాల నుంచి 280 కుటుంబాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు మొత్తం 400 కుటుంబాలు బీవీ జయనాగేశ్వరరెడ్డి సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు. వారికి బీవీ కండువా వేసి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు సీఎం కావాలి, ఎమ్మిగనూరు అభివృద్ధి కావాలంటే బీవీ జయనాగేశ్వరరెడ్డి గెలుపొందాలని వారు ఆకాంక్షించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.


బీవీ సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

# మేమేమి ఏపాపం చేసామో..!

**ఉపాధి పనులు కల్పించరట..**
**రెండు సంవత్సరాలైన బాపురం గ్రామంలో ఉపాధి పనులు లేవు..**
**ఉపాధి పనులు కల్పించడంలో ఎన్ ఆర్ ఇ. జి ఎస్ అధికారులు పూర్తిగా విఫలం..?**
**బాపురం గ్రామం కూలీల ఆవేదన..!**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :**
మామేమి ఏపాపం చేశామో మాఊరు కూలీలకు ఉపాధి పనులు కల్పించరు మాగ్రామం వ్యవసాయ పనులు లేక బ్రతుకు తెరువు కోసం మూట ముల్లు సర్థుకొని పిల్లా పాపలతో సూదూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నామని మాస్వంత ఊరులోనే ఉపాధి పనులు కల్పిస్తే ఇక్కడే పనులు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించికుంటామని కర్నూలు జిల్లా. పెద్దకడు బూరు మండలం పరిదిలోని బాపురం గ్రామానికి చెందిన కూలీలు బూదెమ్మ. వెంకట్రామిరెడ్డి. అయ్యప్ప రెడీ. హనుమంత రెడ్డి. వీరేష్. ఈరన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మాగ్రామంలో దాదాపు వందకు పైగా కుటుంబాలు ఉన్నాయని వారుతెలిపారు . అయితే ఎన్ఆర్ఇజిఎస్ అధికారులు మాత్రం మా గ్రామాకూలీలకు రెండు సంవత్సరాల నుంచి ఉపాధి పనులు కల్పించలేక పోయారని అయితే మాగ్రామానికి ప్రక్కనే ఉన్న చిన్న తుంభళంగ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్నాయి మాగ్రామానికి మాత్రం అధికారులు ఎందుకు ఉపాధి పనులు కల్పించడం లేదని వారు ఉపాధి సిబ్బందిని ప్రశ్నించారు. అలాగే మాగ్రామానికి ఉపాధి పనులు కల్పించమని సంబందిత అధికారులను కోరితే అందుకు వారు ఇన్ని రోజుల నుండి ఎమి చేస్తీరని తమకే ఎదురు ప్రశ్నలు వేస్తున్నారు అని చెప్పారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్. జి ల్లా ప్రాజెక్టుఅధికారులు జోక్యం చేసుకుని బాపురం గ్రామంలో ఉంటున్న వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు కల్పించి తమను ఆదుకోవాలని వారు జిల్లా ఉన్నతాధికారులను కోరారు.






ఉపాధి పనులు కల్పించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్న బాపురం గ్రామ కూలీలు

# పట్టణంలో వాసు ఇంటింటి ప్రచారం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :**

కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్ చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి అలియాస్ వాసు మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియను, నంద్యాల పార్లమెంట్ టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరిని గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారం లో ఎస్వి ప్రసాద్ రెడ్డి, బద్రి సుధాకర్ రెడ్డి, గుండా మణి, రామాచారి, హర్ష పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

# విద్యార్థులకు ఇంటర్న్ షిప్ ధృవపత్రాలు పంపిణీ


ఇంటెన్షిప్ పత్రాలు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు కోటయ్య

**చాగలమర్రి ,మేజర్‌న్యూస్ :**చాగలమర్రి, జిల్లా పరిషత్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్ కోర్సు అయినటువంటి ఎలక్ట్రానిక్స్ కోర్సులో భాగంగా ఈ విద్యా సంవత్సరం నుండి మొదటిసారి ప్రవేశపెట్టిన 12 రోజుల ఆచరణాత్మక జ్ఞానం కార్యక్రమాన్ని (ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం) 26 మంది విద్యార్థులు విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు సాయి రాజేశ్వరి ఇంజనీరింగ్ కాలేజీ, ప్రొద్దటూరు మరియు చాగలమర్రిలోని త్యాగరాజు ఎలెక్ట్రికల్స్, కిరణ్ ఎలెక్ట్రికల్స్ సందర్శించడం జరిగినది. చాగలమర్రి ఎం.ఈ. ఓ. ప్రధానోపాధ్యాయుడు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఒకేషనల్ టెక్నికల్ కోర్సుల ద్వారా ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయన్నారు. అనంతరం ఇంటర్న్ షిప్ పూర్తిచేసిన విద్యార్థులకు షిప్ ధ్రువపత్రాలు పంపిణి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ. యం. కోటయ్య వృత్తివిద్యా ఉపాధ్యాయురాలు శ్రీమతి. యస్. మధురిమ మరియు ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే తిరిగి గెలిపిస్తాయి


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**చాగలమర్రి ,మేజర్‌న్యూస్ :** ఐదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే తిరిగి వైసీపీని గెలిపిస్తాయని వైసీపీ నియోజకవర్గ నాయకులు సిధ్ధార్థరెడ్డి తెలిపారు. ఆయన మండలంలోని జ్ఞానాపురం, చిన్నవంగలి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ టిడిపి మాటలు నమ్మి సంక్షేమాన్ని, అభివృద్ధిని దూరం చేసుకోవద్దని కోరారు. అలాగే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైసిపి నియోజకవర్గ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి ని,నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి,సింగల్ విండో అధ్యక్షుడు దస్తగిరి,సర్పంచు మౌళిభాష,లక్ష్మిదేవి,ఎంపీటీసి లక్ష్మిరెడ్డి,జేసిఎస్ మండల కన్వీనర్ వెంకటరామిరెడ్డి,వెంకటరెడ్డి, వెంకటేశ్వర్రెడ్డి, చిన్నలక్ష్మిరెడ్డి, రామక్రిష్ణారెడ్డి,సర్పంచ్ బంగారు షరీఫ్,గోవిందయ్య,రమణారెడ్డి,శ్రీనివాసరెడ్డి పాములేటి తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా అభ్యర్థి గెలుపు కోసం గంగుల సారిక ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** అభివృద్ధి ప్రదాత ,సంక్షేమ నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మరొకసారి ఆశీర్వదించాలని ఎంఎల్ఏ గంగుల నాని సతీ మణి గంగుల సారికమ్మ ఓటర్లను కోరారు. మంగళవారం మండల కేంద్రమైన రుద్రవర ం, రెడ్డిపల్లె గ్రామాలలో గడప గడపకు ఎన్నికల ప్రచారం ఆమె నిర్వహించారు .ఈ ప్రచారంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గంగుల. బ్రిజెంద్రరెడ్డి (నాని)ని మరియు నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా. బ్రహ్మానంద రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలోవైసిపి సీనియర్ నాయకులు గంగు ల మనోహర్ రెడ్డి,మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గంధం వీర రాఘవరెడ్డి మండల కన్వీనర్లు, ఎం పీపీ, జెడ్పీటీసీ,నాయకులు గ్రామ వైసీపీ నాయకులుకార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు.

# కోట కందుకూరులో వైకాపా ఇంటింటి ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న గంగుల అవంతిక

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని ని గెలిపించాలని ఆయన సోదరి గంగుల అవంతిక ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని కోట కందుకూరులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైకాపాతోని అభివృద్ధి సంక్షేమం అని, మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే వైకాపా అభ్యర్థి సోదరులు గంగుల నానిని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఆమెతోపాటు న్యాయవాది సరితా రెడ్డి పాల్గొన్నారు.
**సిద్ధార్థ రెడ్డి ప్రచారం.. :** వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నాని గెలిపించాలని ఆయన బావ సిద్ధార్థ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం కోట కందుకూరు తో పాటు పలు గ్రామాలలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# ప్రజల భాగస్వామ్యంతో ఆళ్లగడ్డ అసెంబ్లీ ,నంద్యాల ఎంపీ కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం


చాగలమర్రిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

చాగలమర్రి ,మేజర్ న్యూస్ : వచ్చేనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఆళ్లగడ్డ అసెంబ్లీ స్థానానికి, నంద్యాల ఎంపీ స్థానాలకు ప్రజల భాగస్వామ్యంతో కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని భారతీయ కాంగ్రెస్ పార్టీ నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్, ఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి బరుగొడ్ల హుస్సేన్ భాషలు స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రమైన చాగలమర్రిలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ర్యాలీ నిర్వహించింది. కాంగ్రెస్ పార్టీ జెండాలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న దృశ్యాన్ని చూసి ప్రజలు ఆకర్షితులు కావడం విశేషం. సుదీర్ఘకాలం తర్వాత చాగలమర్రిలో కాంగ్రెస్ జెండాలు ప్రచారంలో భాగంగా రెపరెపలాడాయని పలువురుఅభిప్రాయపడ్డారని ఎంపీ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్ భాషలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే సావిత్రి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ఇందిరామ రాజ్యంలో ఇంటింట సౌభాగ్యమేనని, ఎనిమిది అంశాలతో కూడిన మాన్ఫిస్టేను ప్రజా ఆకర్షితంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే 2 లక్షల రైతు రుణమాఫీ, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, 5 లక్షల రూపాయలతో గృహ నిర్మాణం, కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, వృద్ధులకు వితంతువులకు 4000 రూపాయలు పెన్షన్, దివ్యాంగులకు 6000 రూపాయలు పెన్షన్, ఉపాధి హామీ పథకం కూలీలకు రోజుకు 400 రూపాయలు చొప్పున కూలి, అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలోనే కేంద్రం నుండి 30 లక్షల ఉద్యోగాలు, రాష్ట్రము నుండి 2.25 లక్షల ఉద్యోగాలు,రైతుపెట్టుబడి మీద 50% మద్దతు ధర కల్పించడంతో పాటు బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చే నల్ల చట్టాలు అన్ని రద్దు చేయడమే కాకుండాప్రాజెక్టులు అన్నీ పూర్తిచేయడం జరుగుతుందన్నారు. కావున ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బలపరిచి గెలిపించాలని కోరారు. ఈ ర్యాలీలో చాగలమర్రి మండలం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు మాబు హుస్సేన్, గౌస్,భాష, సిరివెళ్ల మండలం కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పసుపల లక్ష్మీనరసింహుడు,సలీం, ఖాజా హుస్సేన్ తదితరులు ఉన్నారు.

# చిరు వ్యాపారులకు అండగా నేనుంటా

**టిడిపి హయాంలో కూరగాయల మార్కెట్ అభివృద్ధి కోసం రూ.5 కోట్లని కేటాయిస్తే ఆ నిధులు వెనక్కి పంపారు**
**గతంలో నేను చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయండని పిలుపు**
**ఎన్నికల ప్రచారంలో టీడీపీ అభ్యర్థి బీవీ**


కూరగాయల మార్కెట్లో మహిళలతో మాట్లాడుతున్న బీవీ

ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మిగనూరులోని చిరు వ్యాపారులందరికీ అండగా నేనుంటా అని టీడీపీ అభ్యర్థి బీవీ జయ నాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఉన్న వ్యాపార సముదాయాలు, కూరగాయల మార్కెట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని ప్రజలకు, వ్యాపారస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగావారినుద్దేశించి బీవీ మాట్లాడుతూ.. 2014- 2019 వరకు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎమ్మిగనూరులో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని సూచించారు. గత టిడిపి హయాంలో ఎంతో ముందుచూపుతో ఎమ్మిగనూరు కూరగాయల మార్కెట్ అభివృద్ధి కోసం నేను రూ.5 కోట్లు నిధులను మంజూరు చేయిస్తే.. దాన్ని కూడా వైసీపీ వెనక్కి పంపించి పైశాచిక ఆనందం పొందిందని బీవీ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే నిధులను కేటాయించడంతో పాటు ఆ పనులన్నీ పూర్తి చేసి అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. గడిచిన ఐదేళ్లుగా వ్యాపారులు ఎన్నో విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే వారిని ఆదుకుంటామని పేర్కొన్నారు. తిరిగి ఆ డబ్బులు రప్పించి మార్కెట్‌ను పూర్తిగా అభివృద్ధి చేసే బాధ్యత తనదేనన్నారు. చిరు వ్యాపారస్తుల నుండి చెత్త పన్ను, జకాయితీ వసూలు చేసి ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా, మరోపక్క వారిపై బెదిరింపులకు దిగుతున్నారని మండిపడ్డారు. చిరు వ్యాపారుల జోలికి వస్తే తాట తీస్తామని బీవీ హెచ్చరించారు. మార్కెట్ ను అభివృద్ధి చేసిన తర్వాత తన తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం అని బీవీ ప్రకటించారు. ఎమ్మిగనూరు ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జరుగుతున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు బీవీ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మళ్లీ చంద్రన్న పాలన వస్తుందని, అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేయడం ఖాయమన్నారు. మార్కెట్లో దుకాణాల విషయంలో సరైన నిర్ణయం తీసుకుని అందరికీ ఆమోదయోగ్యమైన న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. అనంతరం కూరగాయల వ్యాపారం ఎలా ఉందంటూ.. వారి వ్యాపారాల గురించి వృద్ధులను, మహిళలను అడిగి తెలుసుకున్నారు. దీంతో తాము ఎంతగానో అభిమానించే దివంగత మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి తనయుడు జయనాగేశ్వరరెడ్డి కూరగాయల మార్కెట్ లోకి వచ్చి తమ యోగక్షేమాలను తెలుసుకోవడంతో ఇక్కడి చిరు వ్యాపారస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాందాస్ గౌడ్, దయసాగర్, శిల్పి భాస్కర్, ఆంజనేయులు, చేనేత మల్లి, సోమల గూడూరు బాషా, కలీముల్లా, తురేగల్ నజీర్ అహమ్మద్, మిన్నప్ప, నరసింహ దామా, కటారి రాజేంద్ర, ఆఫ్రిదీ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ హయాంలోనే అభివృద్ధి సాధ్యం



క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ : ఎంపి టీడీపీ అభ్యర్థి నాగరాజు,పత్తికొండ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె. శ్యాంబాబు టీడీపీ హయాంలోనే గ్రామాలలో అభివృద్ధి జరిగిందని పత్తికొండ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.యి శ్యాంబాబు,కర్నూలు టీడీపీ ఎంపి అభ్యర్థి నాగరాజు అన్నారు.మండల పరిధిలోని చుంచు ఎర్రగుడి,రాగులపాడు ,సంగాల ,ఆగవెలి,పోత్తుగల్లు ,గుళ్ళమల్లాపురం గ్రామాలలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నారా చంద్రబాబు నాయుడు హయాంలోనే రోడ్లు,సిమెంటు రోడ్లు,డ్రైనేజీ, ఇంకా పలు కార్యక్రమాలు జరిగాయని తెలిపారు.ప్రస్తుతం ఈ ఐదు ఏళ్ల కాలంలోనే అభివృద్ధి కుంటు పడిందని, వారు పేర్కొన్నారు. అభివృద్ధి కొనసాగేందుకు పత్తికొండ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి కె.యి శ్యాంబాబు,కర్నూలు టీడీపీ అభ్యర్థి నాగరాజులను గెలిపించాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆలంకొండ నబిసాహెబ్,మండల కన్వీనర్ కటారుకొండ మర్రి శ్రీరాములు,ప్రకాష్‌గౌడు,మాజీ సర్పంచులు రామాంజనేయులు, గొంగుల్ల మద్దిలేటి,సంగాల మహేష్,పోతుగల్లు ఈ.సోమలింగుడు, గుండ్ల మల్లాపురం బ్రహ్మం,ఆగవెలి వెంకటేశ్వర్లు,ఇంకా పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# భూమా కిషోర్ రెడ్డి ప్రచారం

**వైకాపాలో 20 కుటుంబాలు చేరిక**


వైకాపాలో చేరిన దృశ్యం

ఆళ్లగడ్డ, శిరివెళ్ల మేజర్ న్యూస్ : శిరివెళ్ల పట్టణంలో తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో అభివృద్ధి సంక్షేమం పెద్ద ఎత్తున జరిగిందని రానున్న ఎన్నికల్లో వైకాపా గెలిస్తే ప్రతి కుటుంబానికి పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమం జరుగుతుందని అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఆళ్లగడ్డ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల నానిని గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన సమక్షంలో 21 కుటుంబాలు వైకాపాలో చేరాయి. నాగమ్మ, నాగమణి, రసూల్ బి, హుస్సేన్ బి, వెంకటేశ్వర్లు, మా భాష, వెంకటమ్మ, వెంకటేశ్వర్లు తదితరులు చేయడం జరిగింది. ఆళ్లగడ్డ పట్టణంలో మంగళవారం సాయంత్రం భూమా కిషోర్ రెడ్డి ఆచారి కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# టీడీపీలోకి చేరికల ఊపు

**అధిక సంఖ్యలో బయటకొస్తున్న నేతలు, కార్యకర్తలు**
**టిడిపికి జై కొడుతున్న ప్రజలు**
**టిడిపి పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

**నంద్యాల ,మేజర్ న్యూస్ :**

నంద్యాల నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు జోరందుకున్నాయి. నెలరోజుల క్రితం అన్ని వార్డుల మరియు మండలాల నుంచి మండల స్థాయి నేతలతో పాటు టౌన్ , గ్రామ స్థాయిలో పలువురు కీలక నేతలు, బూత్ ఇంచార్జిలు వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నారని. ఈ నేపథ్యంలో బలిజ, కాపు సేవాసమితి ప్రధాన కార్యదర్శి దండే వెంకట్ నరేష్, ఈర్ల రమణ , మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉసేని ఆధ్వర్యంలో బొమ్మల సత్రం నందు పోల్ రెడ్డి సుబ్బారెడ్డి , ప్రసాద్ , ఓబులే వెంకట ప్రసాద్ , పవన్ కుమార్ రెడ్డి , మహమ్మద్ , మహబూబ్ బాషా , కుమారి మహమ్మద్ , అలీ , మురళి , సుందరమ్మ , ఖాసిం, వలితో పాటు 400 మంది నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేయడం జరిగింది. వీరి వెంట రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, తులసి రెడ్డి ఉన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ఉమ్మడి అభ్యర్థిని ఎన్ఎండి ఫరూక్ ఇంటింటి ప్రచారం స్పీడు పెంచారని . ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు, కార్యకర్తలు వైసీపీ వీడి సైకిల్ ఎక్కుతున్నారన్నారు ఇలా నియోకవర్గంలోని పలు గ్రామాలలో , టౌన్ నాయకులు వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు జోరందుకుందని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో టీడీపీలోకి చేరికల జోరు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు . వైసీపీకి ఆయువుపట్టుగా ఉంటాయనుకున్న పలు గ్రామాలలో మరియు పలు వార్డులు ప్రస్తుతం టీడీపీలోకి చేరికలు పెరిగాయన్నారు. ఇక టీడీపీకి మంచి మెజార్టీ వచ్చే పలు గ్రామాలలో వైసీపీ నాయకులు చేసే ప్రయత్నాలు ఫలించకపోగా బెడిసికొడుతున్నట్లు తెలుస్తుందన్నారు. ఆయా గ్రామాలలో వార్డులలో వైసీపీ నేతల తీరుతో వచ్చే కొద్ది ఓట్లకు కూడా గడ్డు పరిస్థితి నెలకొందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారన్నారు . ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బలంగా కనిపించాల్సిన వైసీపీ శిబిరం రోజురోజుకూ నీరసపడి పోతూ వైసీపీ నేతల్లో ఉత్సాహం తగ్గిపోతోందని వార్డు స్థాయి , గ్రామస్థాయి నేతలు వ్యాఖ్యానిస్తున్నారన్నారు దీంతో వైసీపీలో ఉండే కంటే గుర్తింపు ఉండే టీడీపీలో చేరడం మేలని గ్రామ, వార్డు నేతలు ఎన్ఎండి ఫరూక్‌కు మద్దతు ప్రకటించి సైకిల్ ఎక్కుతున్నారు. అలాగే మే 13న జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పూర్తి చేస్తున్న ఎన్ఎండి ఫరూక్‌కి , నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరికి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజల్ని కోరారు.


ఎన్.ఎం.డి ఫిరోజ్ సమక్షంలో టీడీపీ చేరుతున్న దృశ్యం

# మరోసారి గంగుల బిజేంద్రారెడ్డిని ఆశీర్వదించండి

## గంగుల ప్రభాకర్ రెడ్డి

**దొర్నిపాడు, మేజర్‌న్యూస్ :** మరోమారు ఆళ్లగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రా రెడ్డిని ఆశీర్వదించాలని రాష్ట్ర జలవనరుల శాఖ సలహాదారుడు గంగుల ప్రభాకర్ రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మండల కేంద్రమైన దొర్నిపాడులో ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ మరోసారి సి.ఎంగా వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డిని చేసుకోవాలని అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తున్న జగనన్నను ఆదరించాలని పేదలకు అండగా నిలిచే ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాన్ని ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా బిజేంద్రా రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మవద్దని మ్యానిఫెస్టోలో చెప్పిన హామీలనే కాక చెప్పని హామీలను కూడా నెరవేర్చిన ఘనత జగనన్నకు


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గంగుల ప్రభాకర్ రెడ్డి

దక్కుతుందని అధికారంలోకి రావడానికి ప్రతిపక్షం తప్పుడు వాగ్దానాలను ప్రకటిస్తూ ప్రజలను మభ్య పెడుతూ ఓట్లు అడగటానికి వస్తున్నారని ప్రజలు ఇది గమనించాలని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి టీడీపీకి తగిన బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జలవనరులశాఖ సలహాదారుడు గంగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్‌పిటిసి శంకుతలా రెడ్డి, ఎంపిపి అమర్నాథ రెడ్డి, సొసైటీ ఛైర్మెన్ భూమా చెంచిరెడ్డి, వైసీపీ నాయకులు చంద్రా రెడ్డి, శివశంకర్ రెడ్డి, శివారెడ్డి, బత్తుల క్రిష్ణయ్య, ప్రసాద రెడ్డి, లంబు విజయ్, బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్‌కే పట్టం కట్టండి

**కోసిగి మేజర్ న్యూస్:** త్వరలో జరుగబోయే ఎన్నికల్లో రెండు ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఫ్యాన్‌కే పట్టం కట్టాలని వైకాపా నాయకులు మురళీరెడ్డి అన్నారు. మంగళవారం దొడ్డిబెళగల్, చిన్న, పెద్దభూంపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందాలంటే ఫ్యాన్‌గుర్తుకే ఓటువేయాలన్నారు. అమ్మవడి రైతుభరోసా వంటి పథకాలు అందాలంటే పేదల కళ్ళల్లో ఆనందం నిండాలంటే ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి ఎంపి బి.వై.రామయ్యకు రెండుఓట్లు ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు శ్రీనివాసరెడ్డి, బెట్టన్నగౌడు, నాడుగేని నాగరాజు, మాంతేష్‌స్వామి, దొడ్డి నర్సన్న, గట్టుభీమయ్య, ఆంజినయ్య, జగదీష్‌స్వామి, లవకుశీరన్న, బుల్లి నరసింహులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని ఆదరించండి


ప్రచారం చేస్తున్న మురళీకృష్ణంరాజ్‌దొర

**కోసిగి మేజర్ న్యూస్:** త్వరలో జరుగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి ఓటువేసి ఆదరించాలని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి మురళీకృష్ణంరాజ్‌దొర అన్నారు. మంగళవారం కోసిగి, కోల్‌మాన్‌పేట, దుద్ది గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్‌పార్టీ పరిపాలనలోకి వస్తేనే యస్.సి., యస్.టి, మైనార్టీ కులాలకు లబ్ది చేకూరుతుందన్నారు. బిజేపి, వైకాపా, తెలుగుదేశం వంటి నాయకులు మాటలు నమ్మవద్దని కాంగ్రెస్‌పార్టీతోనే రాష్ట్రం అభివృద్ది చెందుతుందన్నారు. 2లక్షల రైతు రుణమాఫీ, ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియా కూటమి నాయకులు మల్లయ్య, రాముడు, శ్రీనివాస్‌రాజ్‌దొర, రాజు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

## - కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రాంపుల్లయ్య

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రాంపుల్లయ్య పేర్కొన్నారు. మంగళవారం నెట్టేకల్లు గ్రామంలో ఇండియా కూటమి అభ్యర్థి బలపరుస్తున్న రమేష్ యాదవ్ ఎంపి అభ్యర్థి రాంపుల్లయ్యతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొస్తే పేద, మధ్య తరగతి కుటుంబాలు కూడ అభివృద్ధి బాటలో నడుస్తాయన్నారు. కొన్ని దశాబ్దాలుగా టీడీపీ వైసీపీ అధికారంలో ఉండి ప్రజాభివృద్దిని పూర్తిగా విస్మరించారన్నారు. ఆదోని పట్టణంలో ఇద్దరు వ్యక్తులు అధికార ప్రతిపక్షంలో ఉంటూ 60-40గా కొనసాగిస్తూ, పట్టణాన్ని అభివృద్ధికి ఆమడ దూరంగా నెట్టేశారని విమర్శించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావి రాజు, మండల నాయకులు గిడ్డయ్య, సీపీఎం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కాంగ్రెస్ మేనూఫెస్టోను వివరిస్తున్న ఎంపి అభ్యర్థి

### వైసీపీని వీడి టీడీపీలో చేరిన

# మంగంపేట మాజీ ఉప సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు

**అవుకు, మేజర్‌న్యూస్ :** అవుకు మండలం మంగంపేట గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ చిన్ని గంగన్న, లక్ష్మి రెడ్డి, నాగిరెడ్డి, పెద్దనాగిరెడ్డి, కృష్ణా రెడ్డి, కిట్టుడు, సుధాకర్, అంకాల్, బోయరాజు, రామకృష్ణ, లక్ష్మయ్య, బాల కృష్ణ తదితర 15కుటుంబాలకు చెందిన వసీపీ నాయకులు, కార్యకర్తలు బనగానపల్లె టీడీపీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టీడీపీ కండువాకప్పుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన వారు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుని, బనగానపల్లె శాసన సభ్యులు బీసీ జనార్ధన్ రెడ్డిని గెలిపించుకోవడమే తమ ధ్యేయమని తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6 పథకాలతోనే నిజమైన సంక్షేమం ఆంధ్రప్రదేశ్‌కి వస్తుందని తెలిపారు. అనంతరం బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అందరం కష్టపడి తెలుగుదేశం పార్టీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.


టీడీపీ పార్టీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి

### సూపర్ సిక్స్ పథకాలతోనే

# ఆంధ్రప్రదేశ్‌లో అసలైన సంక్షేమం

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ :** కొలిమిగుండ్ల మండలం తోళ్లమడుగు గ్రామంలో నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమంలో బనగానపల్లె తెలుగుదేశం అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి కోడలు బీసీ క్రీరా రెడ్డి పాల్గొన్నారు. మందుగా టీడీపీ , జనసేన నాయకులు ఘనస్వాగతం పలికారు. బీసీ క్రీరారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం వస్తే అన్నదాత పథకం ద్వార రాష్ట్రంలోని ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక నెలకి 4000ఫించన్, ఇంటి దగ్గర అందజేస్తుందని మహిళా శక్తి పథకం ద్వార ప్రతి కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన ఆడపడుచులకి ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుందని తల్లికి వందనం కింద పథకం ద్వార చదువుకునే పిల్లలకు సంవత్సరానికి 15000వేల రూపాయలు తల్లుల ఖాతాలో జమ చేస్తుందని ఏడాదికి మూడు సిలిండర్లు అందజేస్తుందని తెలిపారు.

2024 ఎన్నికల్లో జనసేన, టీడీపీ పార్టీలు కలిసి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జనేన నాయకులు, కార్యకర్తలు బీసీ అభిమానులు పాల్గొన్నారు.

# జగనన్న సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**మహానంది, మేజర్‌న్యూస్ :** రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ ప్రభుత్వాన్ని ప్రజలందరూ ఆశీర్వదించాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మంగళవారం మహానంది మండలంలోని గాజులపల్లి, బసాపురం, ఆంజనేయపురం, ఫారం, ఆర్‌ఎస్ గాజులపల్లి గ్రామాల్లో శిల్పా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం పని చేసిన జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటేనే పేద ప్రజలు సంతోషంగా ఉంటారని అన్నారు. రాష్ట్రంలో కుల,మత,వర్గ,రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల మంచి పాలనను దృష్టిలో ఉంచుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

# సమిష్టితో పనిచేసి పార్టీని గెలిపించుకుందాం



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** అందరం సమిష్టితో పని చేసి వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించు కుందామని నంద్యాల కర్నూలు జిల్లాల వైయస్ఆర్సీపీ అడిషనల్ కోఆర్డినేటర్ వినీత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఓర్వకల్లు మండలం వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు శ్రీ రెడ్డి చిన్నారెడ్డి జె సి ఎస్ మండల కన్వీనర్ లోటరీ భాషతో సమావేశమై మే 13న జరిగే ఎలక్షన్లకు ఏ విధంగా ముందుకు వెళ్లాలి పార్టీ కార్యకలాపాలు ఏ విధంగా నిర్వహించుకొని ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియ చెప్పాలని తెలియజేశారని మండల అధ్యక్షుడు చెన్నారెడ్డి కన్వీనర్ లోటరీ భాష తెలిపారు. కోఆర్డినేటర్ ఆదేశాలను పాటించి 12 ఎమ్మెల్యేగా కాటసాని రాంభూపాల్ రెడ్డిని ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డికీ మండలంలో మంచి మెజార్టీ తీసుకొని వచ్చి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకునేందుకు పనిచేస్తామని వారు తెలిపారు.

### 10లో ఉత్తమ ఫలితాలు సాధించిన

# విద్యార్థులకు అభినందనలు



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచర్ల పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన మౌనిక పదవ తరగతి పరీక్షల్లో 566/600 మార్కులు సాధించినందుకు మంగళవారం వాసవి క్లబ్ నిర్వాహకులు స్థానిక అమ్మవారిశాల యందు శాలువలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో పదవ తరగతిలో ఉన్నత ఫలితాలు సాధించిన విద్యార్థులను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి సోమశేకర్ చేతుల మీదుగా శాలువలతో సన్మానించి సర్టిఫికెట్ లను అందచేశారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షు, కార్యదర్శిలు ఎం.వి. రమణ,జి.వి.ఎస్ గుప్తా,సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, సిబ్బందిని అభినందించారు.

### ఏపీ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో

# ఉత్తమ ఫలితాలు





**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** ఏపీ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో బేతంచెర్ల మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ మరియదాసు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రవేశ పరీక్షల్లో 171 మంది విద్యార్థులకు గాన 152 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. దేశ పోగు వివేక్ 68 మార్కులతో అగ్రగామిగా నిలిచాగా, రెండవ స్థానంలో సంద్ర బోయిన సాహితి 61 మార్కులతో ద్వితీయ స్థానం, మూడవ స్థానంలో రమావత్ వైష్ణవి భాయ్ 57 మార్కులతో నిలిచింది. ఈ పరీక్షలలో వచ్చిన మార్కులరీత్యా పాఠశాల విద్యాశాఖ వారు అడ్మిషన్ కేటాయిస్తారని, కేవలం విద్యార్థుల ప్రతిభ ఆధారంగా, రోస్టర్ కం మెరిట్ ప్రాప్తిపదికన మోడల్ స్కూల్ లో అడ్మిషన్ చేస్తామని ప్రిన్సిపల్ మరియా దాసు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేద్దాం

**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరు కృషి చేద్దాం అని హాలహర్వి మండల టిడిపి నాయకులు పాల్ రెడ్డి,మండల కన్వీనర్ సుధాకర్ లు పిలుపునిచ్చారు. మంగళవారం హాలహర్వి మండలం బల్లూరు,సిద్దాపురం, అమృతాపురం గ్రామాల్లో వారు విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశ పెట్టిన మేనిఫెస్టో ప్రజామోదమైనదని అందరూ మెచ్చిన మేనిఫెస్టో అని అన్నారు.మూడు గ్యాస్ సిలెండర్లు, ఉచితంగా అందిస్తామని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,మెగా డీఎస్సీ వంటి పథకాలు ప్రవేశ పెడతామన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్రీధర్,మారుతి,నాగరాజు,మల్లికార్జున, భీరప్ప,మల్లప్ప లు పాల్గొన్నారు.



హాలహర్వి మండలంలో ప్రచారంలో టిడిపి నాయకులు

# ఆలూరు గ్రంధాలయ అధికారి వెంకటేశ్వర్లు పదవీ విరమణ

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** ఆలూరు పట్టణంలో గ్రంథాలయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎన్.వెంకటేశ్వర్లు మంగళవారం పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా మొలగవల్లి లైబ్రేరియన్ విజయభాస్కర్ సహచర ఉద్యోగులు, సిబ్బంది తో కలిసి వారికి శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధి విషయంలో మరియు వారి యొక్క విధి నిర్వహణ లో వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి అని తెలిపారు. అదేవిధంగా ఆలూరు శాఖా గ్రంధాలయం అధికారిగా మొలగవల్లి శాఖా గ్రంధాలయ అధికారి విజయ భాస్కర్ కు ఇంచార్జీ భాద్యతలు అప్పుచెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలూరు రిటైర్డ్ లైబ్రేరియన్ దంపతులు వెంకటేశ్వర్లు లక్ష్మీ, చిప్పగిరి గ్రంధాలయ అధికారి, అబ్దుల్ రసూల్,రిటైర్డ్ ఏం.ఈ. ఓ చౌడోజి, రిటైర్డ్ టీచర్స్ రామాంజినేయులు, దేవదానం, అగ్రహారం ఈరన్న, వీరాస్వామి, ఏ.కె.మల్లికార్జున, నర్సిరెడ్డి,బి.టీ.లక్ష్మన్న, రామూర్తి,మరియు బి.డి.సి వర్కర్స్ మరియు గ్రంధాలయ పాఠకులు పాల్గొన్నారు



పదవీ విరమణ పొందిన లైబ్రేరియన్‌ను సన్మానిస్తున్న తోటి ఉద్యోగులు.

# ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోండి



పోలీసు కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని సీఐ జయచంద్ర అన్నారు. మంగళవారం మండలంలోని రేవనూరు, కలుగొట్ల, చిన్నకొప్పెర్ల గ్రామాలలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎలాంటి ఘర్షణలకు పాల్పడకుండా తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా చూస్తామన్నారు. ప్రజలు కూడా తమకు సహకరించి ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఉంచడం జరిగిందని, ఎవరైనా విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో రేవనూరు ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

# కోసిగిలో ప్రశాంత వాతావరణానికి బాలనాగిరెడ్డి కృషి

- బాలనాగిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- వచ్చేదే వైకాపా ప్రభుత్వం
- సుందర్‌రాజ్‌దొర

**కోసిగి, మేజర్‌న్యూస్:** రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో ఫ్యాన్‌గాలి బలంగా వీస్తుందని వచ్చేది వైకాపా ప్రభుత్వం అని ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే బాలనాగరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పి.సుందర్‌రాజ్‌దొర కోరారు. ఈ సందర్భంగా వారు విలేకర్లుతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదప్రజలకొరకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పేదవిద్యార్థులు విద్యాపరంగా ఎదిగేందుకు విద్యాదీవెన, విద్యావసతి, విదేశి విద్యావిధానం వంటి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అలాగే పేదప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ఆరోగ్యశ్రీతోపాటు కార్పోరేటు స్థాయిలో పేదలకు వైద్యం అందించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రైతులకు రైతుభరోసాతోపాటు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు. ఎమ్మెల్యే బాలనాగరెడ్డి కోసిగి అభివృద్ధికి అహర్నిషలు కృషిచేస్తున్నారన్నారు. ఎత్తిపోతల పథకాలు, కోట్లాది రూపాయలు సిసిరోడ్లు నీటి సమస్యలు వంటివి పరిష్కరించారన్నారు. వాటితోపాటు పేదప్రజలకు కష్టాల్లో ఉంటే ఆర్థికసహాయాలు వంటి కార్యక్రమాలు కూడా చేపట్టడం జరిగిందన్నారు. కోసిగిలో ఎలాంటి ఘర్షణలు, గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉంచిన ఘనత బాలనాగరెడ్డికే దక్కుతుందన్నారు. కావున అలాంటి వ్యక్తికి ఓటువేసి గెలిపించాలని ఆయన కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న పి.సుంర్‌రాజ్‌దొర

### సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి గౌస్‌దేశాయ్,

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి లక్ష్మీ నరసింహయాదవ్‌ను గెలిపించండి

**పాణ్యం మేజర్ న్యూస్ :** సిపిఎంపాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి శ్రీ గౌస్ దేశాయ్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని పాణ్యం మండలం లోని తమనాలపల్లి .సుగాలి మెట్ట గోరకల్లు . కొండ జూటూరు. పాణ్యం పిన్నాపురం. గ్రామాలలో గ్రామంలో పాణ్యం ఏకవర్గం అభ్యర్థి గౌస్ దేసై నంద్యాల ఎంపీ అభ్యర్థి లక్ష్మీనరసింహ యాదవ్. ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు టి రమేష్ కుమార్ నాగరాజు రైతు సంఘం జిల్లా నాయకులు రాజ శేఖర్ సుబ్బరాయుడు రామచంద్రుడు ఎల్లయ్య. జిల్లా నాయకుడు .సురేష్ ప్రసాద్ .సుధాకర్ ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రతాప్ వెంకటాద్రి ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు నాగరాజు ప్రజానాట్యమండలి బృందం సిఐటియు నాయకులు బాల వెంకట్ తదితరులు. ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది.



సూర్య

బుధవారం | 01 మే 2024

### జగనన్న ఇచ్చిన హామీలు...

# జనం మెచ్చిన పథకాలు

- చంద్రబాబువి బురిడీ హామీలు
- గుమ్మనూరులో ఇంటింట ప్రచారంలో విరుపాక్షి



మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ తో కలిసి డోలు కొడుతున్న విరుపాక్షి

**ఆలూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో వైసిపి పార్టీ ప్రకటించిన మేనిఫెస్టో జనం మెచ్చిన పథకాలు అని పేదవాడు బాగుపడేందుకు రూపొందించిన మేనిఫెస్టో ప్రజామోదం పొందిందని వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైసిపి అధికారంలోకి వస్తుందని ఆలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి అన్నారు.మంగళవారం చిప్పగిరి మండలంలో గుమ్మనూరు,బంటన హాల్,ఏరూరు గ్రామాల్లో వారుమాజీ ఎంపి గోరంట్ల మాధవ్, వైకుంఠం మల్లికార్జున, మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ,మండల కన్వీనర్ మారయ్యలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నిట్రవట్టి గ్రామంలో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, కురువ సంఘం నాయకులతో కలిసి డోలు వాయించారు. అనంతరం గుమ్మనూరు, బంటనహాల్, ఏరూరు గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ ముఖ్యంగా మహిళా ఓటర్లను ఆకర్షిస్తూ ప్రచారం నిర్వహించారు.వైసీపీ పార్టీ చేపట్టిన మేనిఫెస్టో లో జగనన్న గత ఐదేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను పెంచి పేదవాడికి అందిస్తున్నాడని అన్నారు.అమలుకు సాధ్యం అయ్యే పథకాలు మాత్రమే ప్రవేశ పెట్టామని అమలు సాధ్యం కాని ఉత్తుత్తి హామీలు చంద్రబాబు లాగా బురిడీ కొట్టించే హామీలు ఇవ్వలేదన్నారు.అలాగే గుమ్మనూరులో విరుపాక్షి ప్రచారానికి గ్రామంలో వైసీపీ నాయకులు భారీగా తరలివచ్చి పూల వర్షం కురిపించారు. చాలా మంది నాయకులు తాను రాజకీయాల్లోకి అడ్డుకున్నారని నేను నా కోసం రాజకీయాల్లోకి రాలేదని పేద ప్రజల కోసం పెత్తందార్ల ఆట కట్టించడానికి రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు నాగప్ప, ఓబులేసు,లోకనాథ్,మల్లికార్జున, పెద్దయ్య లు పాల్గొన్నారు.



గుమ్మనూరు లో మహిళా ఓటర్లకు వైసిపి సంక్షేమ పథకాలు చూపిస్తున్న విరుపాక్షి, వైకుంఠం, మసాల పద్మజలు



మీ ఓటు వైసిపి కే వేయండి అంటున్న విరుపాక్షి

# వైసీపీకి మద్దతు తెలిపిన ఎంఐఎం కుటుంబాలు



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాగిని రవిసింగారెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణం 10వ వార్డు ఎంఐఎంకి చెందిన 150 కుటుంబాలు వైసీపీ కౌన్సిలర్ అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా సమక్ష్యంలో వైసీపీకి మద్దతు తెలిపారు. వీరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శిల్పా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాల ఓల్డ్ టౌన్10వ వార్డుకు చెందిన కుటుంబాలు ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అసరుద్దిన్ ఒవైసి సూచనలతో వైసీపీకి మద్దతు తెలియజేస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూర్‌బాషా, ఎంఐఎం కార్యకర్తలు నిసార్, నిజామ్, సోహెల్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

**చంద్రబాబును నమ్మకండి – నాగిని రవిసింగారెడ్డి**

2014 ఎన్నికల్లో టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టో అమలు చేయలేని విశ్వసనీయత లేని చంద్రబాబు నాయుడును ప్రజలు నమ్మవద్దని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి సతీమణి నాగిని రవిసింగారెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం సాయంత్రం నంద్యాల 6వ వార్డు వైసీపీ కౌన్సిలర్ పురందరకుమార్, మాజీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నాగిని రవిసింగారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడప గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమ, అభివృద్ధి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి చేసిన పనులను వివరించారు. మేనిఫెస్టో పత్రాలను అందించి ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేసి వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్, రవి, ర మిజ, నాగేష్, నారాయణ, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.



ఎంఐఎం కార్యకర్తలతో శిల్పా మోహన్‌రెడ్డి, తదితరులు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

### దద్దనాలను ఎండబెట్టిన

# అసమర్థ ఎమ్మెల్యే కాటసాని : బీసీ

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** పడమటిపల్లెల దాహార్తిని తీర్చడానికి తాను తీసుకొచ్చిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని నిలిపివేసి దద్దనాలకు నీరందకుండా ఎండబెట్టిన అసమర్థ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా మంగళవారంనాడు పసుపల, పాతపాడు, మీరాపురం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నవరత్నాలు అంటూ గొప్పలు చెబుతూ అమ్మఒడి ఇద్దరు పిల్లలకి ఇస్తామని ఒకరికే ఇచ్చి దారుణంగా మోసం చేసిందని అందులో కూడా రెండు వేల రూపాయలు తగ్గించి పేద ప్రజలను మోసం చేసిందని ఐదేళ్లలో విద్యుత్ బిల్లులను 9సార్లు పెంచిందని ఎన్నికల ముందు నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జనవరి 1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మోసం చేశారని అన్నారు. పడమటి పల్లెలకు కొచ్చెరువు నుండి నీళ్లు తెప్పిస్తానని నాడు కాటసాని మాట ఇచ్చి నేడు విస్మరించారని అన్నారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మిగిలిన పనులన్నింటిని పూర్తి చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల వాణిజ్య విభాం అద్యక్షులు టంగుటూరి శీనయ్య, కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, వంగల పరమేశ్వర రెడ్డి, బాల నాయుడు, భూషన్న, షేక్షావలి, పాతపాడు మహేశ్వర రెడ్డి, చిన్నస్వామి, శంకేశ్వర రెడ్డి, బత్తుల నారాయణ రెడ్డి, బత్తుల భాస్కర్ రెడ్డి, బత్తుల గోపాల్ రెడ్డి, యాగంటి మాజీ ఛైర్మెన్ బత్తుల బాలిరెడ్డీలు పాల్గొన్నారు.

### బొగ్గుల దస్తగిరిని గెలిపించుకుందాం

# కోట్ల వర్గీయులతో హోరెత్తిన ప్రచారం

**కోడుమూరు, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి బొగ్గుల దస్తగిరిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. కోడుమూరు పట్టణంలో మంగళవారం చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కోట్ల వర్గీయులు అందరూ విభేదాలకు స్వస్తి చెప్పి కొండపేటలో ప్రచార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. టిడిపి మండల కన్వీనర్ కోట్ల కవితమ్మ, సర్పంచ్ భాగ్య రత్నమ్మ, మాజీ సర్పంచ్ సిబి, లతమ్మ,కెయి రాంబాబు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,హేమాద్రి రెడ్డిలు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి తో ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టారు. మే 13న జరిగే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని, ఓటర్లు సైకిల్ గుర్తుకు ఓట్లు వేయ్యాలని వారు ఓటర్లను కోరారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లకు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని ఓటర్లకు తెలుపుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రజల ఆశీర్వాదంతో ముఖ్యమంత్రి అవుతారని సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి కుటుంబం కలకలలాడుతుందని వారు తెలిపారు. వైసీపీ మేనిఫెస్టోలో చెప్పడానికి ఏమీ లేదని అంత శూన్యమని వారు విమర్శించారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భృతిని, ప్రత్యేక రైతుకు 20వేల ఆర్థిక సహాయం అందజేత, ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు అందజేయడం, స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు అకౌంటులకు జమ చేయడం, ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండలను ఉచితంగా అందజేస్తామని అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం టిడిపి చేపడుతుందని ఓటర్లను ఆకర్షించే విధంగా చెబుతూ చెబుతూ బొగ్గుల దస్తగిరి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అమ్మడగుంట్ల కృష్ణారెడ్డి, స్థానిక నేతలు మల్లికార్జున గౌడ్, రవీంద్రగౌడ్, బడిసా గౌడ్, ఎల్లప్ప నాయుడు గోపాల్ నాయుడు, రామచంద్ర యాదవ్, విజయ్ కుమార్, నరేంద్ర, బలరాం నాయుడు, గిడ్డయ్య నాయుడు, భాస్కర్, శ్రీనివాసులు, కుమార్, డీలర్ చంద్ర, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంద్రయ్య, నాగేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.







# పాణ్యం అడ్డా కాటసాని గడ్డ

## ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

## 29వ వార్డ్ కార్పొరేటర్ సంఘాల సుదర్శన్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పాలనలో అభివృద్ధి బాటలో నడుస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు న్యాయం జరుగుతుందని ఈ నేపథ్యంలో పాణ్యం నియోజకవర్గ సీనియర్ రాజకీయ నాయకుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించుకుందాము అందిపించుకుందామని 29వ వార్డు కార్పొరేటర్ సంఘాల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం 30 వార్డులోని శరీన్ నగర్ లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్ రెడ్డి ఎన్నికల ప్రచారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘాల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయ అనుభవం ద్వారా పాణ్యం నియోజకవర్గ ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కావున ప్రజలందరూ ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శివారెడ్డి, జయన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా చెక్‌పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



వాహనాల తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండల పరిధిలోని గాజులపల్లి గ్రామం వద్ద ఉన్న అంతర్ జిల్లా చెక్‌పోస్టును నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం సాయంకాలం ఆయన చెక్‌పోస్టును తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు సలహాలు జారీ చేశారు. విధుల పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నంద్యాల జిల్లాలోకి ప్రవేశించు అన్ని మార్గాలలో చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేసి అక్రమంగా నగదు, మద్యం, గంజాయి మొదలగునవి జిల్లాలోకి ప్రవేశించకుండా నిరంతరం తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రశాంత ఎన్నికల లక్ష్యంగా పోలీసు అధికారులు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర, తాలూకా రూరల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

## తెదేపా పథకాలు ప్రజా సంక్షేమ పథకాలు

**చిప్పగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎస్సీ సబ్ ప్లాన్ కింద సిసి రోడ్లు వేశామని ఆలూరు తెదేపా అభ్యర్థి వీరభద్ర గౌడ్ అన్నారు. మంగళవారం చిప్పగిరి మండలం నంచర్ల,బెల్డోన, చిప్పగిరి తదితర గ్రామాల్లో మాజీ జడ్పీటిసి మీనాక్షి నాయుడుతో కలిసి పర్యటించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చబ్రదబాబు నాయుడు పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టారని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ప్రతి మహిళకు నెలకు1500,మూడు గ్యాస్ సిలెండర్ లు మంజూరు, అమ్మకు వందనం పేరుతో ఇంట్లో ఉన్న పిల్లలకు 15 వేలు, రైతులకు 20 వేలు ఏడాదికి అందించడం హెూప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో టిడిపియువ నాయకులు మల్లికార్జున గౌడ్,ఎంపీటీసీ రజని, వెంకటేష్, సర్పంచ్ గోవిందు, మండల కన్వీనర్ షేక్షావలి, తిమ్మయ్య, చెన్నప్ప యాదవ్, సతీష్, గోవర్ధన్, భీమా, కిష్టప్ప, చంద్ర, నరసింహులు, నాగరాజు లు పాల్గొన్నారు.



వీరభద్ర గౌడ్,మీనాక్షి నాయుడులను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు



బెల్డోన టీడీపీ నాయకులతో వీరభద్ర గౌడ్

## రైతు సమస్యలను గాలి కొదిలేసిన

# వైకాపా ప్రభుత్వం : బీసీ ఇందిరమ్మ



బీసీ ఇందిరమ్మకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** రైతు సమస్యలను వైకాపా ప్రభుత్వం గాలికి వదిలేసిందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ తన ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా సంజామల మండలం బొందలదిన్నె, వసంతాపురం, హోత్రమాన్ దిన్నె, నట్లకొత్తూరు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు సమస్యలను పట్టించుకోవడం లేదని రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీలు సాంకేతిక పనిముట్లు, గిట్టుబాటు ధర లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్నదాత పథకం ద్వార రాష్ట్రంలోని రైతులందరికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని నిరుద్యోగులకు 20లక్షల ఉద్యోగాలు ఉద్యోగాలు రాని వారికి 3వేల రూపాయల నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్ రెడ్డి ఎంపిక అయ్యాక బొందలదిన్నె గ్రామంలో హెలిమెంటరీ స్కూల్ బాగు చేయిస్తామని వీటి సమస్యలు పరిష్కరిస్తామని వసంతాపురంలో గ్రావెల్ రోడ్డు, నీటి కాల్వలను బాగు చేయిస్తామన్నారు.

## కృష్ణాపురంలో హెూరెత్తిన వైసిపి ప్రచారం ఆర్భాటంతో

# కదం తొక్కిన వైసిపి కార్యకర్తలు



**కోడుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కృష్ణాపురం గ్రామంలో మంగళవారం వైసిపి చేపట్టిన ప్రచారం లో గ్రామస్తులు అందరూ ఏకధాటిగా కదంతొక్కారు. బళ్లారి రోడ్డు నుండి కృష్ణాపురం వరకు పెద్ద ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీని ఏర్పాటు చేశారు. ట్రాక్టర్లు ఆటోల పై వైసీపీ జెండాలను రెపరెపలాడిస్తూ గ్రామ పురవీదుల గుండా వైసిపి ప్రచారాన్ని హెూరెత్తించారు. తమ అభిమాన నేతలైన కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కొత్తకోట ప్రకాశ్ రెడ్డి, గ్రామ వైసిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డిలపై పూల వర్షం కురిపిస్తూ, బాణా సంచా కాలుస్తూ, డప్పుల దరువుల మధ్య కేరింతలతో ప్రచారం సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదప్రజల అభివృద్ధి వైయస్ జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను అభివృద్ధి బాటలో నడిపిన ఘనత వైఎస్ జగన్ కే దక్కిందన్నారు. ఇంటింటి ఓటర్లను కలుసుకొని వైసిపి అభ్యర్థి ఆదిమూలపు సతీష్ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని వారు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాడు నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నిర్మించారని అన్నారు. అదేవిధంగా ఆరోగ్య సురక్ష పథకం పేరుతో అందరికీ అందరికీ వైద్యం అందే విధంగా వెసులుబాటు కల్పించడం జరిగిందని ఓటర్లకు తెలిపారు. బీసీలకు మైనార్టీలకు ఎస్సీలకు అన్ని రంగాల్లోనూ ప్రాధాన్యతనిచ్చిన ఘనత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అటువంటి పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాల్సిన బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. గత ఎన్నికల్లో మేనిఫెస్టోలో చెప్పిన పథకాన్ని అమలు చేసి దమ్మున్న మగాడుగా ఓటు అడిగి ఆకు వైయస్ జగన్ కు దక్కిందన్నారు. చంద్రబాబు నాయుడు కల్లబొల్లి మాటలను ప్రజలు వినే పరిస్థితిలో లేరని, కొత్తరాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామంటే గతంలో రాష్ట్రప్రజలు ఒక అవకాశం ఇచ్చినప్పటికీ రాష్ట్ర అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని విస్మరించారని వారు చెప్పారు. ఇప్పుడు ఎలాగైనా సీఎం కూర్చుని చేపట్టాలని పదవికాంక్షతో అమలుపరచడానికి వీలులేని పథకాలను కల్లబొల్లి మాటలతో చెప్పడం విడ్డూరంగా ఉందని, అలాంటి వారి మాటలు నమ్మే పరిస్థితుల్లో ఓటర్లు లేరని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రఘునాథ్ రెడ్డి, వైసీపీ మండల కమిటీ రమేష్ నాయుడు, సొసైటీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కటిక మాసుం, రాఘవేంద్ర, లింగమూర్తి, పుల్లయ్య, బోయ వెంకటేష్, ఈరన్న, వెంకటగిరి వైసీపీ నాయకులు వెంకటశివుడు, గిరి ,మద్దిలేటి, పాలకుర్తి సర్పంచ్ సలీం తదితరులు పాల్గొన్నారు.







సూర్య
బుధవారం | 01 మే 2024

# కూటమి అభ్యర్థుల గెలుపు అభివృద్ధికి మలుపు



ప్రచారం చేస్తున్న కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**దేవనకొండ మేజర్ న్యూస్**

రానున్న ఎన్నికలలో కూటమి అభ్యర్థుల గెలుపు రాష్ట్ర అభివృద్ధికి కీలక మలుపు అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ,జనసేన ఇన్చార్జీ వెంకప్ప, మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ అన్నారు.ఎన్నికల ప్రచారంలో బాగంగా మంగళవారం మండల కేంద్రమైన దేవనకొండ నందు వారు విస్తృత ప్రచారం నిర్వహించారు.కూటమి గెలిస్తే రాష్ట్ర ప్రజలకు అందించే సంక్షేమ పతకాల గురించి వివరిస్తూ కూటమి అభ్యర్థి వీరభద్ర గౌడకు కర్నూలు ఎంపి అభ్యర్థి పంచలింగాల నాగరాజుకు రెండు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.అభివృద్ధి కావాలంటే చంద్రబాబును మళ్లీ అధికారంలోకి రప్పించుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామచంద్ర నాయుడు,బడిగింజల రంగన్న,చిట్టెం చిన్నయ్య, మలకన్న, రామారావు నాయుడు, మల్లయ్య,వీరాంజనేయులు,రాజాసాహెబ్,రాజగోపాల్ గౌడ్,మస్తాన్, నాగేశ్వరావు, చాంద్,బాలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమఠం 33 రోజుల హుండీ ఆదాయం రు 3,83,70,00





శ్రీమఠంలో 33 రోజుల హుండీ పురుషుల లెక్కింపు దృశ్యం

**మంత్రాలయంమేజరున్యూస్:**

శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో గత 33 రోజుల హుండీ లెక్కింపు పూర్తి అయ్యింది. అందిన సమాచారం మేరకు శ్రీరాఘవేంద్రస్వామి భక్తులు హుండీకి సమర్పించిన నగదు ఇప్పటి వరకు రు రు 2,64,86,493 కరెన్సీ రూపంలో సమకూరింది. అదే విధంగా నాణెముల రూపంలో రు 6,97480 శ్రీమఠానికి సమకూరింది. శ్రీమఠానికి హుండీ ద్వారా మొత్తం రు 2,71,83,973 సమకూరింది. బంగారం 41గ్రాములు, వెండి 1290 గ్రాములు శ్రీమఠానికి సమకూరియి. హుండీ లెక్కింపులో శ్రీమఠం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. శ్రీమఠం అధికారులు పర్యవేక్షించారు.

# రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవలు

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్:**

రోటరీక్లబ్ ఆఫ్ న ంద్యాల ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులుగా దండే దస్తగిరి నియమించిన రోజు నుంచి ప్రస్తుతం వరకు సేవల పరంపర కొనసాగుతుందని రోటరీక్లబ్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గవర్నమెంట్ విద్యార్థిని, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి సుమారు 4వేల స్టీల్ ప్లేట్లు పంపిణీ, నోటు పుస్తకాల పంపిణీ, దుప్పట్లు, దుస్తుల పంపిణీ, ఉచిత ఆపరేషన్లు, తోపుడుబండ్ల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ, దేవాలయాలకు సహకారం, మహిళా అధికారులకు, కవులకు సన్మానాలు ఇలా పలురకాల సేవా కార్యక్రమాలు చేసుకుంటూ అందరి మన్ననలు పొందుతుందన్నారు. ఆయన ఏ రంగంలో ఉంటే ఆ రంగంలో నిస్వార్థంగా సేవ చేసే వ్యక్తిగా దండే దస్తగిరికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. క్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి మాట్లాడుతూ ఎండలో వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులకు రూ.45వేలు విలువచేసే 20 పెద్ద గొడుగులను మార్కెట్, బస్టాండ్, నూనెపల్లి, మున్సిపల్ కార్యాలయంలలో ఉన్న ఏరియాలలో చిరు వ్యాపారులకు సహాయం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, బాలకృష్ణ, విజయ శేఖర్ రెడ్డి, వేణుగోపాల్, మధుసూదన రావు తదితరులు పాల్గొన్నారు.



గొడుగులు పంపిణీ చేస్తున్న క్లబ్ సభ్యులు

# అవినీతి పాలనకు చివరి ఘడియలు

- వాడి వేడి ప్రసంగాలతో బుడ్డా దూకుడు
- వర్ధన్ బ్యాంకు అక్రమార్కులపై చర్యలు
- నియోజకవర్గ అభివృద్ధి నా భాధ్యత

**బండిఆత్మకూరు, రూరల్ మేజర్‌న్యూస్ :-**

ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వ పాలనకు చివరి ఘడియలని శ్రీశైలం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఈర్నపాడు, జీ.సీ.పాలెం, కడమలకాల్వ, వెంగళరెడ్డిపేట, రామాపురం తదితర గ్రామాలలో ఎన్నికల ప్రచార రోడ్డు షోను నిర్వహించారు. వీరితో పాటు నంద్యాల బీజేపీ పార్టీ కన్వీనర్ ఆభిరుచి మధు, జి.సి.పాలెం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన రోడ్‌షోలలో బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ అరచాక పాలనతో ప్రజలు విసుగెత్తి పోయారని అందుకు నిదర్శనమే గ్రామాలలో ప్రజలు పెద్ద ఎత్తున టీడీపీ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్దే తప్ప వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం అన్నారు. తెలుగుగంగ ప్రధాత ఎన్టీఆర్ వల్లనే సీమ జిల్లాలు సస్యశామలం అవుతున్నాయని, రెండో కారుకు నీరు ఇవ్వలేని పరిస్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని అన్నారు. తమ ప్రభుత్వం వస్తే రెండు కారులకు నీరు అందించి అండగా ఉంటానన్నారు. ఈ క్రమంలో జి.సి. పాలెం గ్రామానికి చెందిన రాము అనే యువకుడు ఐదు లక్షల రూపాయలు వర్ధన్ బ్యాంకులో డిపాజిట్టు చేసి మోసపోయానని బుడ్డా దృష్టికి తీసుకువచ్చాడు. వర్ధన్ బ్యాంకు వల్ల 30 కోట్ల ప్రజాధనాన్ని లూటీచేశారని ఎంతటి వారైనా విడిచిపెట్టేదిలేదని అన్నారు. అనంతరం సోమయాజులపల్లెలో బుడ్డా ప్రసంగిస్తుండగా స్థానిక వైసీపీ నాయకుడు చిన్నపాటి వాగ్వాదం వల్ల ఎన్నికల ప్రచారం కాస్త వెడెక్కింది. అక్కడ ఉన్న స్థానికులు, పోలీసులు సర్ది చెప్పడంతో వాగ్వాదం సద్దుమణిగింది. అనంతరం ఈర్నపాడు గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున బుడ్డాకు స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరికి అండాగా ఉంటామని సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం పాటుపడతానని అన్నారు. అనంతరం కడమలకాల్వ, వెంగళరెడ్డిపేటలలో పర్యటించిన బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి గ్రామ నాయకులు మద్దిగారి భూపాల్, వెంగళరెడ్డిపేట శ్రీను ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు బొల్లవరం మల్లేశ్వరరెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు సురేష్, లాయర్ కృష్ణారెడ్డి, పడమటూరు సాయిబాబారెడ్డి, తాతికొండ బుగ్గరాముడు, జి.సి.పాలెం మర్చంట్ శోభారాణి, ఉప సర్పంచ్ చిన్న లింగారెడ్డి, శ్రీను, శింగవరం సుబ్బయ్య, ఎంఆర్‌పీఎస్ సుబ్బన్న, సోమయాజులపల్లి చెన్నారెడ్డి, ఈర్నపాడు సిద్ధం ప్రతాపరెడ్డి, అన్యం శంకర్‌రెడ్డి, నాగభూపాల్‌రెడ్డి, బండిరాజు, ఓంకారం మాజీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, పిట్టం రామకృష్ణారెడ్డి, కడమలకాల్వ సుబ్బ లక్ష్మయ్య, మద్దిగారి భూపాల్, మద్దిగారి మద్దిలేటి, మల్లిఖార్జున, వెంగళరెడ్డిపేట శ్రీను, బి.కోడూరు భరద్వాజశర్మ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జి.సి. పాలెంలో వర్ధన్ బ్యాంకు మోసాలపై వివరిస్తున్న బుడ్డా

# చంద్రబాబు ప్రజాగళం విజయవంతం

మండల టీడిపి నాయకులకు కృతజ్ఞతలు
టీడిపి రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న వై.నాగేశ్వరరావుయాదవ్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు డోన్ పట్టణంలో ఈనెల 29వ తేదిన నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమాన్ని ప్యాపిలి మండలం నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి, విజయవంతం చేసిన మండల టిడిపి నాయకులకు మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్యాపిలి మండలంలోని జలదుర్గంను మండలంగా ప్రకటిస్తామని, ప్రజలకు ఒకటిన్నర సెంటు స్థలం ప్రస్తావన, గుండ్రేవుల ప్రాజెక్ట్, ముస్లింలకు, బలిజలకు భరోసా వంటి హామీలను నారా చంద్రబాబునాయుడు ఇవ్వడం సంతోషకరంగా ఉందన్నారు. కావున త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, గడ్డం అంకిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, టిడిపి మండల అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య, నాయకులు ఆర్.కృష్ణమోహన్, గొల్ల రామ్మోహన్‌యాదవ్, నడిగడ్డ నాగేంద్ర, ఖాజాపీరా, గండికోట పెద్ద రామాంజినేయులు, పోతుదొడ్డి పుల్లారెడ్డి, ప్రిన్సిపాల్ మధు, ఆర్.మల్లికార్జున , పెద్దపూదిళ్ళ దాసు, సుభాష్, చంద్రబోస్, ఓబులేసు, రామకృష్ణ, చిన్నపూదిళ్ళ భాస్కర్‌నాయుడు, బాలకృష్ణ, శేఖర్, తొప్పెల హరి, రామిరెడ్డి, సిబిల్లీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# దోచుకోవటమే జగన్ పని

- నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్ట్ మాండ్ర
- టీడీపీ మ్యానిఫెస్టో అదుర్స్ - కాతా రమేష్‌రెడ్డి

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :**



మిడ్తూరు మండల పరిధిలోని కడుమూరు గ్రామంలో ఎన్నికల శంఖా రావం కాతారమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పూరించారు. పల్లెబాట కార్యక్రమంలో కర్నూలు గ్రామానికి చెందిన సుధాకర్‌రెడ్డి, సల్కోటి గోవర్ధన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఇద్రూస్ ఆధ్వర్యంలో సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తూ ఇంటింటికి తిరిగారు. మంగళవారం చంద్రబాబు ప్రకటించిన మ్యానిఫెస్టో అదుర్స్ అంటూ ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని అన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం స్థానికుడు గిత్తా జయసూర్య టీడీపీ అభ్యర్థిగా ఓటు వేయాలని మాండ్ర శివానందరెడ్డి కోరారు. ఈ సందర్భంగా మాండ్ర మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో దోచుకోవడమే దాచుకోవడమే జరిగిందని ప్రజలు దారుణంగా మోసపోయారని పరిపాలనలో చేతకాని జగన్ కారణంగా వ్యవస్థలన్ని నిర్వీర్యం అయిపోయాయని అన్నారు. మరోసారి జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో భూములను దోచుకోవడానికి ల్యాండ్ సీలింగ్ యాక్టును కూడా అమలులోకి తెచ్చారని రాష్ట్రంలో ఇక ఏమి మిగలదని ఇప్పటికైన ఆ ప్రజలు గమనించి టీడీపీకే ఓటు వేయాలని గిత్తా జయసూర్యను గెలిపించుకొని చంద్రబాబు ఇచ్చిన లిఫ్టు ఇరిగేషన్, మండలానికి ఎత్తిపోతల పథకాన్ని తీసుకొస్తాడని, మండలాన్ని సస్యశామలం చేస్తాడని టీడీపీ మ్యానిఫెస్టోలో వివరించిన పథకాలను ఇంటింటికి తిరుగుతూ వివరిస్తూ మాండ్ర, గితాత జయసూర్య కోరారు. గ్రామంలో సమస్యలన్నీ స్థానికుడైన జయసూర్యకు తెలుసని, ఆదరించడని టీడీపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని నందికోట్కూరు నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగురవేసి బాబుకు కానుకగా ఇద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, పలుచాని మహేశ్వరరెడ్డి, సున్నంపల్లి శ్రీనివాసులు, రాముకొండలరెడ్డి, రమణరెడ్డి, సోఫీసాహెబ్, మగ్బుల్, ఇసాక్, షఫి, దాసు, రాజారావు, నందకిశోర్, పెద్ద పుల్లయ్య, నాగరాజు తదితర టీడీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ విధి విధానాలు నచ్చి టీడీపీ నుంచి వైసీపీలోకి : మాజీ మంత్రి



మాట్లాడుతున్న శిల్పా మోహన్‌రెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**
వైఎస్సార్‌సీపీ విధి విధానాలు నచ్చిన టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి రావడం శుభ పరిణామమని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం 9వ వార్డు నుంచి 30 కుటుంబాలు వైసీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అమీర్ బాష ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. శిల్పా మాట్లాడుతూ మూడు సంవత్సరాల్లో ఓల్డ్ టౌన్ ప్రాంతాన్ని ఎమ్మెల్యే శిల్పా ఎంతో అభివృద్ధి చేశారన్నారు. మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేపడతారన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లా, సలాం, సల్మాన్, షరీఫ్, మహబూబ్, హసన్, తదితరులు ఉన్నారు.

**సంక్షేమమే వైసీపీ అజెండా – మాజీ మంత్రి**
ప్రజా సంక్షేమమే వైసీపీ అజెండా అని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం 10,30వ వార్డుల నుంచి బీజేపీ కార్యకర్తలు వైసీపీలో చేరారు. శిల్పా మోహన్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ నంద్యాలలో చేపట్టిన అభివృద్ధిని చూసి ఆకర్షితులై పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హర్షవర్ధన్, సాయి కౌశిక్, నిఖిల్, శ్యామ్‌సుందర్, వినోద్‌కుమార్, శివ, బావేష్, వాహిద్, శ్యాం తదితరులు ఉన్నారు.



శిల్పాను సన్మానిస్తున్న దృశ్యం

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

– ఎంసిసి నిబంధనలు తప్పనిసరి
– సాధారణ ఎన్నికల పరిశీలకులు శ్రీ మీర్ తారీఖ్ ఆలీ

**ఆదోని, మేజర్ న్యూస్ :**
ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీలో ఉన్న అభ్యర్థులు సహకరించాలని ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల (ఎన్నికల అబ్జర్వార్) సాధారణ ఎన్నికల పరిశీలకులు శ్రీ మీర్ తారీఖ్ ఆలీ పేర్కొన్నారు. మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆదోని నియోజకవర్గంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మే 2, 5వ తేదీలలో పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు జరిగే ఈవిఎం కమీషనింగ్ కు తప్పనిసరిగా హాజరు కావాలని, హోమ్ ఓటింగ్ సంబంధించి ఫారం 12 ద్వారా 63 మంది ఓటర్లు హోమ్ ఓటింగ్ కొరకు దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు హోమ్ ఓటింగ్ ప్రక్రియ మే 6వ తేది నుండి 8వ తేది వరకు జరుగుతుందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 32 రకాల నిత్యావసర సేవలందిస్తున్న వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ వేసే అవకాశం ఉన్నందున ఈసారి నూతనంగా ఫెసిలిటేషన్ కేంద్రంగా మున్సిపల్ మెమోరియల్ స్కూలులో ఏర్పాటు చేశామన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ ఎంసిసి నిబంధనలు రాజకీయ పార్టీలు తప్పకుండా పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఆదోని పట్టణంలోని ఆర్ట్స్ కాలేజి, వాల్మీకినగర్‌లోని జీహ్వేశ్వర పాఠశాల, మల్లికార్జున విద్యాలయ, పాత టిజియల్ పాలిటెక్నిక్ కాలేజీ, మేదరిగేరిలోని గవర్నమెంట్ కళాశాల, తదితర 23 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలతోపాటు ర్యాంప్ పటిష్టమైన భద్రత ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, తహశీల్దార్ హసినా సుల్తానా, తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ కేంద్రాలను
తనిఖీ చేస్తున్న సాధారణ ఎన్నికల పరిశీలకులు

# గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టీడీపీ గెలవాలి

– తాగు–సాగునీరు సమస్యను పరిష్కరిస్తా
– ఓం నగర్ దళిత వాడకు స్మశాన వాటిక కు స్థలాన్ని ఇప్పిస్తాం
– గ్రామ గ్రామాన టీడీపీ ప్రచారం

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :**
మంత్రాలయం నియోజకవర్గంలోని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. ప్రచారంలోభాగంగా, మంత్రాలయం మండల పరిధిలోని సింగరాజనహళ్ళి, పరమాన్‌దొడ్డి, విద్యానగర్, ఓం నగర్, మాలపల్లె, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో నెలకొన్న తాగు,సాగునీరు, డ్రైనేజీ సమస్యలు తీరాలంటే టీడీపీని గెలిపించాలన్నారు. పరమాన్‌దొడ్డి గ్రామంలో దళితులు స్మశాన వాటికను ఇప్పించాలని కోరగా, తనను గెలిపిస్తే ఖచ్చితంగా స్మశాన వాటికకు స్థలాన్ని కేటాయిస్తామని వారికి హామీ ఇచ్చారు. చిన్నతుంబళం చెరువులో పంటలకు సాగునీరు కాకుండా చేపలు వేసి వ్యాపారం కోసం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అనుచరులు వాడుకుంటున్నారని, అందుకే గ్రామాల ప్రజలకు సాగునీరు కొరత ఏర్పడిందన్నారు. తాము అధికారంలోకి వస్తే ఈ చెరువు ద్వారా సాగునీరు అందజేసి రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. గ్రామాల్లో ఉన్న మౌళిక సదుపాయాలు కూడ తీరుస్తానని హామీ ఇచ్చారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ఆయన వివరించారు. ఆయనకు గ్రామాల్లో టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గోపాల్‌రెడ్డి, చావిడి వెంకటేష్, మాజీ జెడ్పిటీసీ లక్ష్మయ్య, భీమయ్య, బీసీసెల్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, శంకర్ నాయక్, చంద్ర, లక్ష్మన్న, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి

# ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించిన ఎన్‌డీఏ కూటమిని గెలిపించండి



మాట్లాడుతున్న నంద్యాల నాగేంద్ర

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్**
: అన్ని విధాలుగా ఆర్యవైశ్యుల సమస్యలను అర్థం చేసుకొని ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం టీడీపీ మానిఫెస్టోలో సైతం తగు ప్రాధాన్యత కల్పించిన ఎన్‌డీఏ కూటమి విజయానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని చెప్పిందంటే ఖచ్చితంగా చేస్తుందని అలాంటి కూటమి విజయం కోసం ప్రతిఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు.

# రాజీనామ చేసిన పిఆర్.పల్లి వాలంటీర్లు



రాజీనామ పత్రాలను ఎంపిడిఓకు అందిస్తున్న వాలంటీర్లు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**
మండల పరిధిలోని పిఆర్.పల్లె గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్లు మంగళవారం రాజీనామాలు చేశారు. అనంతరం స్థానిక ఎంపిడిఓ సాయిమనోహర్‌కు రాజీనామ పత్రాలను అందజేశారు. రాజీనామ చేసిన వారిలో పిఆర్.పల్లె గ్రామానికి చెందిన బాలిశ్వర్‌యాదవ్, బాలు, విజయ్‌మోహన్, పి.హరినాథ్‌రెడ్డి వాలంటీర్లు ఉన్నారు.

## ఉత్తమ ఫలితాలతోనే
# భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలు
## ఎంపిడిఓ సాయిమనోహర్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**
విద్యార్థులు ఉత్తమ ఫలితాలతోనే భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలను అధిరోహించగలరని ఎంపిడిఓ సాయిమనోహర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు రోజుల క్రితం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్యాపిలి మండల టాప్ 5లో ఉత్తమమైన ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను మంగళవారం స్థానిక ఎంపిడిఓ సమావేశం భవనం నందు శాలువాలు, పూలమాలతో ఎంపిడిఓ సాయిమనోహర్, ఎంపిపి గోకులలక్ష్మి, జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డిల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పదవ తరగతి పరీక్షలే ప్రామాణికమని, ఏ స్థాయి ఉన్నత విద్యను అభ్యసించాలన్నా పదవ తరగతి ఉత్తీర్ణతతోనే అందుకు తగ్గ గుర్తింపు ఉంటుందన్నారు.

కావున విద్యార్థులు చెడు సావాసాలకు, చెడు అలవాట్లకు బానిసలు కాకుండా బంగారు భవిష్యత్తు కోసం పాటుపడాలన్నారు. పిఆర్.పల్లె గ్రామ హైస్కూల్ విద్యార్థినీ అమృత 567 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలవడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి బాలకృష్ణ, ఎంఈఓ వెంకటేష్‌నాయక్, పిఆర్‌ఏఈ ప్రభాకర్‌రెడ్డి, పిఆర్.పల్లి హెచ్‌ఎం శ్రీధర్‌రాజు, కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీలతో ఎంపిపి, జడ్పిటిసి, అధికారులు, హెచ్‌ఎంలు

# సూపర్‌సిక్స్‌కు సమాధి

- ఎన్నికలకు ముందే చేతులెత్తేసిన చంద్రబాబు
- బడ్జెట్ అంచనా లేకుండానే బూటకపు హామీలు
- బీజేపీ, జనసేన ఒత్తిడితో సూపర్ సిక్స్‌కు టీడీపీ మంగళం
- కొత్త ప్రజా మేనిఫెస్టో పేరుతో ప్రజలను మోసం చేసే ఎత్తుగడ
- నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :**
పొత్తు కూటమి పార్టీలైన బిజెపి, జనసేన ఒత్తిడితో టీడీపీ అధినేత చంద్రబాబు సూపర్ సిక్స్‌కు సమాధి కట్టారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికలకు ముందే చంద్రబాబు చేతులెత్తేశారన్నారు. బడ్జెట్ అంచనా లేకుండా బూటకపు హామీలను గుప్పించారని ధ్వజమెత్తారు. కొత్త ప్రజా మ్యానిఫెస్టో పేరుతో ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ఎత్తుగడ వేశారని ఆరోపించారు. 42వ వార్డులో కౌన్సిలర్ శిరీష, వార్డు ఇన్‌చార్జ్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రజలకు మరింత మంచి చేకూరే విధంగా నవరత్నాల ప్లస్ ప్రవేశపెట్టారని ప్రజలకు మంచి చేసే వైఎస్సార్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఇంటింటి ప్రచారంలో కోరారు. శిల్పా రవి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో చూసి తెలుగుదేశం నాయకులకు భయం మొదలైందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు మార్చేసే పనిలో ఉన్నారన్నారు. చంద్రబాబు నాయుడు గతంలో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఒక్కటి సైతం అమలు చేయలేదన్నారు. 2024 ఎన్నికల ముందే సూపర్ సిక్స్ పథకాలను చంద్రబాబు స్వస్తి పలికారన్నారు. కొత్తగా ప్రజా మేనిఫెస్టో పేరుతో మళ్లీ హామీలు రూపొందిస్తున్నారన్నారు. ఇన్నాళ్లు సూపర్ సిక్స్ పథకాలు అంటూ ఊదరగొట్టిన టీడీపీ ఇప్పుడు వాటిని అమలు చేయలేమని చేతులెత్తేసిందన్నారు. ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకుని ప్రజా మేనిఫెస్టో తయారు చేశామని కొత్త రాగం అందుకున్నారన్నారు. రాబోయే ఎన్నికలు టీడీపీకి చావో రేవో అన్నట్లుగా మారడంతో చంద్రబాబు, లోకేష్ ఐదేళ్లుగా నోటికొచ్చిన హామీలు ఇచ్చారన్నారు. ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాలు పంచి సంతకాలు తీసుకున్నారన్నారు. చంద్రబాబు ఎన్ని కుప్పిగంతులు వేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, జగన్మోహన్‌రెడ్డి మాట ఇస్తే మడమ తిప్పరని ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే ఆయన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మార్కెట్ యార్డు వైస్ చైర్మెన్ చుమ్మా నాగన్న, మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవి, కుమ్మరి రాముడు, తిరుపాలు, కోటి, వార్డు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



నాగినిరెడ్డికి హారతులు పడుతున్న మహిళలు

**సామాన్యులే వైసీపీ స్టార్ క్యాంపైనర్లు – పార్టీ సైనికులు**
**– ఎన్నికల సమరంలో విజయాన్ని అందించే సాధకులు**
**– శిల్పా మహిళా బ్యాంక్ ఛైర్‌పర్సన్ నాగిని రవి సింగారెడ్డి**

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైఎస్సార్ పార్టీకి సామాన్యులే స్టార్ క్యాంపైనర్లుగా వ్యవహరిస్తూ ఎన్నికల సమరంలో వైఎస్సార్‌సీపీకి సైనికులుగా నిలిచి అఖండ విజయాన్ని అందించాలని నంద్యాల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఒకటవ వారులో మాజీ కౌన్సిలర్ కన్నమ్మ , ఇన్‌చార్జి మునయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటి ప్రచారంలో ప్రజలకు వివరించారు. అనంతరం నాగినిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న అధికారం చేపట్టిన ఐదు సంవత్సరాలలో అర్హులైన లబ్దిదారులకు అందించిన సంక్షేమం, అభివృద్ధి చేపట్టిన పలు కార్యక్రమాలు ప్రజలకు తెలియజేసేందుకు పార్టీకి పెద్ద ఎత్తున ప్రచారాలు, వివిధ మాధ్యమాలు, సభలు, సమావేశాలు అవసరం లేదన్నారు. వైఎస్సార్‌సీపీ చేసిన మంచి పనులను నలుగురికి తెలియజేసేందుకు సామాన్యులే స్టార్ కాంపైన్లుగా పని చేస్తున్నారన్నారు. ఫరూక్ నంద్యాలకు చేసింది ఏమి లేదన్నారు. ఏమైనా చేసి ఉంటే చెప్పాలని కోరారు. నంద్యాల ప్రజలు విజ్ఞులని, మంచి చేసిన వారికే పట్టం కడతారన్నారు. ఈ కార్యక్రమంలో బోడెన్న, ఎర్రన్న, తిమ్మరాజు, నాగస్వామి, నాగార్జున, మధుబాబు, శేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**పేదల–మహిళా పక్షపాతి జగన్**
**–మహిళా స్వశక్తికి ముందడుగులు**
**వేసిన ప్రభుత్వాన్ని గెలిపించండి – శిల్పా రెడ్డి**

రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పేదల–మహిళా పక్షపాతి జగనన్న మేనిఫెస్టోలో మహిళా స్వశక్తికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ నవరత్నాలు ప్లస్ సంక్షేమ పథకాలను ప్రకటించారని ఎమ్మెల్యే సోదరి శిల్పా రెడ్డి అన్నారు. జగనన్న పేద ప్రజల సంక్షేమం కోసం ముందడుగులు వేస్తూ నవరత్నాలు ప్లస్ అనే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. మంగళవారం పట్టణంలోని 21వ వార్డులో రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్ ఆధ్వర్యంలో శిల్పా రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం శిల్పా రెడ్డి మాట్లాడుతూ దేశంలో మరే రాష్ట్రంలో ఊహించని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో సామాజిక మహా విప్లవానికి జగనన్న శ్రీకారం చుట్టార న్నారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తూ వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నార న్నారు. 2019 ఎన్నికల్లో ప్రకటించిన నవరత్నాలు సంక్షేమ పథకాలు అమలు చేశారని, వాటిని కొనసాగింపుగా నవరత్నాలు ప్లస్ పథకాలు అమలు కావాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసీపీ నాయకులు శేషగిరి రావు, వెంకటేష్, రాజారామ్, సుబ్బరాయుడు, నాగేశ్వర్‌రావు, అంబయ్య, భాస్కర్, కాశి, ఓబులేసు, మహేష్, బాల ఉశేనయ్య గౌడ్, అప్పన్న గౌడ్, హుస్సేన్ గౌడ్, చిన్నోడు, దేవి, కాశీం, రహీం, తదితరులు పాల్గొన్నారు.



శిల్పాకు హారతులు పడుతున్న మహిళలు



వైసీపీ మ్యానిఫెస్టోను వివరిస్తున్న శిల్పా రెడ్డి



కోట్ల సమక్షంలో టిడిపిలో చేరిన దళితులు

## కోట్ల సమక్షంలో వైసిపి నుండి టిడిపిలో చేరిక

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**
ప్యాపిలి పట్టణంలోని దళితవాడకు చెందిన 30 కుటుంబాలు మంగళవారం కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి సమక్షంలో మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, గడ్డం అంకిరెడ్డిల ఆధ్వర్యంలో వైకాపాను వీడి టిడిపిలోకి చేరాయి. ఈ సందర్భంగా కోట్ల టిడిపి కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రగుంట్లపల్లె బత్తుల రమేష్‌రెడ్డి, ఖాజాపీరా, రాజా రవి, సీబిల్లి రంగన్న, బర్మా శ్రీధర్ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలుపోటములు ప్రజానిర్ణయాలు

**–వైసీపీ అభ్యర్థిని ఓడిస్తామని బీరాలు పలకటం గొప్పకాదు**
**–పట్టుమని వంద ఓట్లు పడని నీవు ఒక రాజకీయనాయకుడివా...?**

**మంత్రాలయంమేజరున్యూస్ః**
మంత్రాలయం నియోజకవర్గంలో పట్టుమని వంద ఓట్లు పడని వ్యక్తి రాజకీయనాయడెలా అవుతాడు. పైగా వైసీపీ అభ్యర్థిని ఓడివచడమే లక్ష్యమని బీరాలు పలకటం ఇంకా ఆశ్చర్యం అనిపిస్తోంది. కనీసం ఈ వ్యక్తి వార్డుమెంబరుగానైనా గెలవగలడా అంటే అదీ ప్రశ్నార్థకమేమరి. మంత్రాలయం నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి వై.బాలనాగిరెడ్డిని విమర్శించిన మాత్రాన గొప్పరాజకీయ నాయకుడివి అవుతాననుకున్నవా. ఆయనెక్కడ....నీవెక్కడ.. తారతమ్యాలు తెలుసుకొని హుందాగా వ్యవహరిస్తే మంచి రోజులు వస్తాయి. అలా కాదని వ్యవహరిస్తే కాలమే అందుకు సమాధానం చెబుతుందని వైసీపీ అభిమానులు పేర్కొనడం గమనార్హం.

## పొదుపు సంఘాలకు
# రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణం

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :**
తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పొదుపు సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలుగుదేశం పార్టీ శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, బీజేపీ నంద్యాల పార్లమెంట్ కోకన్వీనర్ అభిరుచి మధులు పేర్కొన్నారు. మంగళవారం శింగవరం, సోమయాజులపల్లె గ్రామాల్లో టీడీపీ, బీజేపీ నాయకులు కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీ కూటమితో ఇటు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, అటు దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి ఖాయమని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ హయాంలోనే అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. రైతులు పొలాలకు వెళ్లేందుకు ఆయకట్టు రోడ్లు వేయడం జరిగిందన్నారు. అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత తాము వేసిన రోడ్ల పై ఒక గంప మట్టి వేయలేని పరిస్థితి నెలకొందన్నారు. అంతేగాక ఓంకారం రహదారికి రూ.17 కోట్లు నిధులు ఇచ్చి టీడీపీ హయాంలోనే పనులు మొదలుపెట్టడం జరిగిందన్నారు. అయితే ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఇంత వరకు బిటి రోడ్డును పూర్తి చేయలేకపోయారని అన్నారు. దీంతో ప్రతి రోజు ఓంకారం క్షేత్రానికి వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఢిల్లీ నుంచి అప్పులు తెస్తేనే రాష్ట్ర ప్రభుత్వానికి పూట గడవని పరిస్థితి నెలకొందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాను ప్రవేశపెడుతున్నట్లు స్టిక్కర్లు వేసుకుని ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిసి పాలెం సర్పంచు కంచెర్ల శోభారాణి, ఉప సర్పంచు కంచెర్ల లింగారెడ్డి, శింగవరం టీడీపీ నాయకులు రామసుబ్బయ్య, సోమయాజులపల్లె మాజీ సర్పంచు అల్లె చెన్నారెడ్డి, అల్లె ఈశ్వర్‌రెడ్డి, తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీజేపీ నాయకులు, జనసేన కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

# కుప్పం కన్నా మిన్నగా డోన్ అభివృద్ధి

ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః**
టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గం కుప్పం కన్నా డోన్ నియోజకవర్గం మూడింతలు అభివృద్ధి సాధించిందని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీకి మంచి చెబితే వినపడదు....అభివృద్ధి చేస్తే కనపడదని విమర్శించారు. నేటి పసి పిల్లల భవిష్యత్తుకు పండు ముసలి వయస్సులో ఉన్న చంద్రబాబునాయుడు ఏవిధంగా గ్యారంటీ, భరోసా ఇస్తారో చెప్పాలన్నారు. రాసిచ్చిన స్లిప్‌లు చూసి చదివితే అభివృద్ధి కనబడదన్నారు. సోమవారం డోన్ పాతబస్టాండ్ సర్కిల్‌లో సభ నిర్వహించుకున్న చంద్రబాబు ఒకసారి గంధీ బొమ్మ నుంచి మొదలుపెట్టి గిర్రున తిరిగి చూస్తే అభివృద్ధి కళ్ళకు కట్టేదన్నారు. మంగళవారం మండలంలోని యు.కొత్తపల్లె, సీసంగుంతల, ఉంగరానిగుండ్ల గ్రామాల్లో ఆర్థిక మంత్రి బుగ్గన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలన్నీ నీటి మాటలేనన్నారు. ఆశ పెట్టిన నాయకుడు ఆచరణలో చూపుతాడా లేదా అని కూడా ప్రజలు ఆలోచించాలన్నారు. గ్యాస్ సబ్సిడి, మహాలక్ష్మి పథకాల పేరుతో 2014లో మహిళలను దారుణంగా మోసం చేయడ వారు ఇంకా మరువలేదన్నారు. విద్యార్థులకు బస్‌పాస్ రాయితీలివ్వడాన్ని సైతం చంద్రబాబు తన మనస్సులో మాట పుస్తకంలో వ్యతిరేకించిన విషయం వాస్తవం కాదా అన్నారు. ప్రజలు ప్రశ్నిస్తారనే భయం లేకుండా ఆచరణ సాధ్యం కాని హామిలివ్వడం దేశంలోనే ఒక్క చంద్రబాబుకే సాధ్యమైందన్నారు.

**డోన్‌లో వైయస్ఆర్‌పార్టీలోకి చేరికలు.....**
ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి నాయకత్వంలో వైయస్ఆర్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతుంది. మంత్రి బుగ్గన సమక్షంలో దాదాపు 200ల మంది టిడిపి కుటుంబాలు వైయస్ఆర్‌సిపి తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం ఉదయం


కొత్తపల్లె ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన

పట్టణంలోని సుందర్‌సింగ్‌కాలనీ నుంచి 50 కుటుంబాలు వైకాపా కండువాలు కప్పుకున్నాయి. అనతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా యు.కొత్తపల్లె గ్రామ నాయకుల సమక్షంలో 100 టిడిపి కుటుంబాలు వైకాపాలో చేరాయి. ప్రచారం ముగించుకొని వచ్చిన తరువాత డోన్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇందిరాంపల్లె గ్రామానికి చెందిన షేక్ షాషావలి సమక్షంలో మంత్రి బుగ్గన నాయకత్వంలో 10 టిడిపి కుటుంబాలు వైకాపాలో చేరాయి. అంతకు ముందు మల్లెంపల్లె గ్రామానికి చెందిన 30 టిడిపి కుటుంబాలు మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ టి.రామచంద్రుడు సమక్షంలో 30 కుటుంబాలు వైకాపా కండువాలు కప్పుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పోరేషన్ చైర్మన్ ఎం.శ్రీరాములు, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, నాయకులు బొబ్బల శివరామిరెడ్డి, సోమేస్‌యాదవ్, మల్యాల భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ శ్రీవిద్య, సీసంగుంతల సర్పంచ్ సిద్దయ్య, ఉంగరానిగుండ్ల సర్పంచ్ శాంతమ్మ, కొత్తపల్లె హుస్సేన్, ఉంగరానిగుండ్ల చిన్నమద్ధి, నరసింహులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించండి


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్**
: వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవిని సార్వత్రిక ఎన్నికల్లో గెలిపించాలని మండల కన్వీనర్ కారం నాగరాజు, సర్పంచు శ్రీరాములు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చక్రాలగ్రామంలో చక్రాల సర్పంచు శ్రీరాములు ఆధ్వర్యంలో ఇంటింటికెళ్ళి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల కోసం సంక్షేమ పథకాలను సీఎం జగన్ ప్రవేశపెట్టారన్నారు.

నియోజకవర్గంలో ఎమ్మెల్యే అందుబాటులో ఉంటూ, అభివృద్ధి పనుల చేశారన్నారు. చక్రాల గ్రామంలో సీసీరోడ్డు, రైతు భరోసా తదితర కేంద్రాలకు కొన్ని కోట్లు ఖర్చు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేశారన్నారు. మరోసారి ఎమ్మెల్యేను గెలిపించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో మురళీధర్‌రెడ్డి, ఉప సర్పంచు రంగ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకట నాయక్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిల్పా గెలుపు కోసం అత్తాకోడళ్ళ పోరాటం

- అడుగడుగునా అత్తాకోడళ్ళకు ఘనస్వాగతం
- మరోసారి శిల్పాను గెలిపించాలంటూ పట్టణంలో ఎన్నికల ప్రచారం


శిల్పా తరుపున ప్రచారం నిర్వహిస్తున్న భార్య శిల్పా భాగ్యలక్ష్మి


శిల్పా తరుపున ప్రచారం నిర్వహిస్తున్న కోడలు శిల్పా మాన్విత

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**
శ్రీశైలం నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డిని మరోసారి గెలిపించి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే భాగ్య కల్పించాలని, అభివృద్ధిని ఆశించే ప్రతి ఒక్కరు శిల్పా చక్రపాణిరెడ్డికి ఓటు వేసి వేయించి గెలిపించాలంటూ అత్తాకోడళ్లు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ ప్రజల కుటుంబ సభ్యులు, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేసిన శిల్పాను మరోసారి గెలిపించాలంటూ శిల్పా చేసిన సేవా కార్యక్రమాలను వివరిస్తు ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రచారంలో పట్టణ ప్రజలు అడుగడుగున ఘనస్వాగతం పలుకుతూ ఆత్మీయంగా ఆదరిస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ మారుఫ్ ఆసియా, కోఆప్షన్ సభ్యులు ఎంఎ రషీద్, వైస్ చైర్మన్‌లు పువ్వాడి దివ్యా, రాజగోపాల్, కౌన్సిలర్ విజయ్ చౌదరి, మహబూబ్ బాష, కలిముల్లా, పట్టణ అధ్యక్షులు సయ్యద్ మీర్, వైసిపి నాయకులు పువ్వాడి భాస్కర్‌ల ఆధ్వర్యంలో ప్రచారానికి వచ్చిన అత్తాకోడళ్ళకు ఘనస్వాగతం పలుకుతున్నారు. గడప గడపకు తిరుగూత వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తు ప్రచారం చేస్తున్నారు. గ్యారెంటీ లేని బాబు మాటలను నమ్మవద్దని, అభివృద్ధి, సంక్షేమ పథకాలు మళ్ళి అందాలంటే వైసిపిని గెలిపించాలంటూ ప్రజలను వేడుకొంటున్నారు. శిల్పాను గత ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించారని, మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా శిల్పా మేలు చేశాడని అనిపిస్తేనే మరోసా ఓటువేసి గెలిపించాలన్నారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డికి, ఎంపి అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డికి ఓటు వేసి వేయించి గెలిపించాలని మీ రుణం తీర్చుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి బుగ్గను అధిక మెజార్టీతో గెలిపించండి

**బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి**


గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైకాపా నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**
ప్యాపిలి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ బోరా మల్లికార్జునరెడ్డిలు ప్రజలను కోరారు. మంగళవారం మండల పరిధిలోని ఊటకొండ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ మంత్రి బుగ్గన చేపట్టిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ప్రకాశ్‌రెడ్డి, ఎంపిటిసి మద్దయ్య, రామకృష్ణారెడ్డి, గ్రామ వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుంగనూరు సమన్వయకర్తగా ధర్మారం మన్నె సుబ్బారెడ్డి


చంద్రబాబునాయుడితో ధర్మారం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః**
పుంగనూరు నియోజకవర్గ ఎన్నికల టిడిపి సమన్వయకర్తగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మారం మన్నె సుబ్బారెడ్డిని టిడిపి అధిష్టానం నియమించింది. ఆ మేరకు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం మంగళవారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెంనాయుడు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ధర్మారం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని అదేవిధంగా తనపై నమ్మకం ఉంచి బాద్యతలు అప్పగించిన అధినేత చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాఘవేంద్రరెడ్డికి ఒక అవకాశం ఇవ్వండి


ప్రచారం నిర్వహిస్తున్న రఘునాథ్‌రెడ్డి

**- మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :**
మా సోదరుడు ఉమ్మడి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికి ఒక అవకాశం ఇవ్వాలని టీడీపీ నాయకులు రఘునాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంత్రాలయం మండల పరిధిలోని సుంకేశ్వరి, మాధవరం తాండ గ్రామాల్లో ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన చంద్రబాబు ప్రవేశ పెట్టిన సూపర్‌సిక్స్ పథకాల గురించి ఇంటింటికెళ్లి వివరించారు. తమ సోదరుడిని గెలిపిస్తే గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రాలయం పోలీసులు


వృద్ధురాలిని తీసుకెళ్తున్న పోలీసులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్**
మంత్రాలయం రాఘవేంద్రస్వామి పరిసర ప్రాంతంలో ఒక అనాథ వృద్ధురాలిని అనాథ ఆశ్రమంలో చేర్పించారు. చాలా రోజుల క్రితం గుర్తుతెలియని వృద్ధురాలు తుంగభద్ర నదీ పరిసర ప్రాంతాల్లో ఉండేది. ఆమెకు ఆరోగ్యం క్షీణించడంతో అక్కడ టెంకాయల వ్యాపారం నిర్వహిస్తున్న కొందరు మంత్రాలయం ఎస్.ఐ గోపినాథ్‌కు సమాచారం అందజేశారు. ఎస్ఐ స్పందించి సిబ్బందితో కలిసి ఆదోని జీవనజ్యోతి ఆశ్రమంలో చేర్పించి మానవత్వం చాటుకున్నారు.

సూర్య



## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి



ఓటర్లను అభ్యర్థిస్తున్న సీపీఐ నాయకులు

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :**
పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్యను కంకి కొడవలి, కాంగ్రెస్ అభ్యర్థి రాంపుల్లయ్యకు హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని పత్తికొండ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఎంపిటీసీ పెద్ద ఈరన్నలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని బీసీ బాలికల వసతి గృహం, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయాలని అనేక ఉద్యమాలు చేపట్టి యువతకు నిరుద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాటాలు చేస్తున్న ఇండియా అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దిడ్డిశీను, శాఖ కార్యదర్శి రవి, ప్రజానాట్య మండలి బృందం కారుమంచి, ఖాసీం, ఆంజనేయులుతోపాటు ప్రజాసంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు టీడీపీ అండ



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :**
నిరుపేదలకు ఎల్లప్పుడు టీడీపీ అండగా ఉంటుందని మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు, మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్టి, టీడీపీ నాయకులు రాజశేఖర్‌లు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని అట్టేకల్లు గ్రామంలో నిరుపేద 30 సంవత్సరాల గొల్ల సులోచన అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె భర్త కూడ ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. వారికి నలుగురు సంతానం. వారి కుటుంబానికి టీడీపీ నాయకులు రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఇందులో గ్రామ నాయకులు మహేష్, శేక్షావలి, లక్ష్మన్న, పంపన్న, మల్లప్ప, హనుమంతప్ప, తదితరులు పాల్గొన్నారు.

## శిల్పా అంటే
## నమ్మకం శిల్పా అంటే ధైర్యం – శిల్పా శ్వేతారెడ్డి

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :**
ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ద్వారకానగర్, పీపీనగర్, గండిపేట, 104,106, 118 బూతులలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని శిల్పా చక్రపాణిరెడ్డి కూతురు శిల్పా శ్వేతారెడ్డి మంగళవారం వైఎసార్‌సీపీపార్టి నాయకులతో కార్యకర్తలతో అభిమానులతో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. మే 13న జరుగబోయే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి, వేయించి ఎమ్మెల్యేగా శిల్పా చక్రపాణిరెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆమె కోరారు. జగనన్న పాలనలో ప్రతి ఒక్కరికి లబ్ధి జరిగిందని తెలిపారు. మరొకసారి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టికి అవకాశం కల్పించాలని మరింత అభివృద్ధి చేపట్టేందుకు సాధ్యమవుతుందని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సాఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న శ్వేతా రెడ్డి మహిళా నాయకులు.

### నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే
# బుడ్డాను గెలిపించండి : శైలజ

– బుడ్డా శైలజ ఆధ్వర్యంలో టిడిపి పార్టీలో చేరిక

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:**
శ్రీశైల నియోజకవర్గంలో అభివృద్ధి జరిగి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలంటే సైకో పాలనను సాగనంపి మీ కుటుంబ సభ్యుల్లో ఒకరైన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి బుడ్డా శైలజ కోరారు. మంగళవారం 3వార్డులో షాలిపైల్మాన్ నగేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా బుడ్డా శైలజ పార్టీ కండువాలతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పట్టణంలో బుడ్డా తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి చేసే నాయకుడిని గెలిపించుకోవాలని, నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిదంటే బుడ్డా హాయంలోనే అనే విషయాన్ని ప్రజలకు గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు చేపట్టిన సూపర్‌సిక్స్ పథకాలతో అన్నివర్గాల అభివృద్ధి జరగడంతో పాటు రాష్ట్ర భవిషత్ పదిలంగా ఉంటుందన్నారు. సైకో పాలనతో ఇప్పటికే ప్రజలు విసుగు చెంది టిడిపిని స్వాగతిస్తున్నారని, స్వచ్ఛందంగా పార్టీలో చేరుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని అన్నారు. ఒక్కచాన్స్‌తో అధికారంలోకి వచ్చి ప్రజలను ముప్పుతిప్పలు పెట్టిన వైసిపికి బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని, ప్రతి ఒక్కరు చైతన్యవంతులు కావాలన్నారు. రాష్ట్ర భవిషత్‌కు గ్యారెంటీనిచ్చే టిడిపి గెలిపించుకోవాలని, మేనిఫెస్టోను వివరిస్తు నియోజకవర్గానికి మేలు చేసే నాయకుడిని గెలిపించాలని కోరారు. శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డికి, ఎంపి బైరెడ్డి శబరికి సైకిల్ గుర్తుపై ఓటువేసి వేయించి గెలిపించాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



బుడ్డా శైలజ ఆధ్వర్యంలో టిడిపి పార్టీలో చేరుతున్న దృశ్యం

# రామచంద్రయాదవ్‌పై దాడి చేయడం హేమమై చర్య

– బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రఘురాముడు యాదవ్

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :**
ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికి స్వేచ్ఛగా తిరిగే హక్కు, మాట్లాడే హక్కు ఉంది. పుంగనూరు నియోజకవర్గంలో భారత చైతన్య యువజన పార్టి అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ అభ్యర్థిగా సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడు. అభ్యర్థిగా నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి వెళ్ళి ప్రచారం చేసుకునే హక్కు ఉంది. అది ప్రత్యర్థి గ్రామమైనా మా గ్రామానికి ప్రచారానికి రావద్దు అని అడ్డగించే హక్కు ఎవరికీ లేదు. కాని, రామచంద్రయాదవ్ పెద్దారెడ్డి సొంత గ్రామానికి ప్రచారం



కొరకు వెళితే పెద్దారెడ్డి అనుచరులు రాళ్ళతో దాడి చేయడం హేయమైన చర్య. ఈ దాడిలో 15 వాహనాలు ధ్వంసం కావడమే కాకుండా 15 మందికి గాయాలు అయ్యాయి. పోలీస్‌స్టేషన్ ఎదుటనే ప్రచార వాహనాలకు నిప్పు పెట్టి కాల్చారు. రామచంద్రయాదవ్‌పై హత్యా ప్రయత్నం చేసిన పెద్దారెడ్డి గూండాలపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్. రఘురాముడు యాదవ్ పోలీస్ అధికారులను డిమాండ్ చేశాడు. అధికారం కోసం నాకు ఎవరూ ఎదురు ఉండకూడదనే దురహంకారం ఉండకూడదు. ప్రజాస్వామ్యాన్ని అవమాన పరిచేలా ప్రత్యర్థులను, ప్రజలను, పేదవాడిని, భయభ్రాంతులకు గురిచేస్తు దాడులు చేయడం అమానుషమని అన్నారు.

# కంగాటి శ్రీదేవమ్మ గెలుపే మా లక్ష్యం



వైకాపా కార్యాలయంలో మాట్లాడుతున్న మాల కుల పెద్దలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:**
పత్తికొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గెలుపే మా లక్ష్యంగా పనిచేస్తామని పట్టణానికి చెందిన మాలకులస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక వైకాపా కార్యాలయం నందు పత్తికొండ నియోజకవర్గ వైకాపా యువనేత కంగాటి రామ్మోహన్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డిల సమక్షంలో వైకాపాలోనే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మాజీ ఆర్మీ అంజి, బాలుర జడ్పిహెచ్‌ఎస్ విద్యాకమిటీ చైర్మన్ నూకల శ్రీనివాసులు, మోహన్, రంగస్వామి, నాగరాజు, కృష్ణ, మధుశేఖర్, మధు, గోవిందులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

**గడివేముల, మేజర్‌న్యూస్ :**
మండలంలోని ఆర్లగడ్డ గ్రామానికి చెందిన మనస్వీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి పూర్తి చేసింది. ఆరవ తరగతి చేరడానికి మోడల్ స్కూల్ నందు ఎంట్రన్స్ పరీక్షలు వ్రాయగా 82 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. ఆరవ తరగతి



అధిక మార్కులు సాధించిన మనస్వీ

చేరడానికి మొత్తం 105 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 99 మంది విద్యార్థులు అర్హత సాధించారని మండల టాపర్‌గా నిలిచిన మనస్వీని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిని నిర్వహిస్తున్న మహేశ్వరరెడ్డి కుమార్తె అదే పాఠశాలలో చదివి మండల టాపర్‌గా నిలిచినందున తోటి ఉపాధ్యాయులు మహేశ్వరరెడ్డిని అభినంధించారు.

# మాటమీద నిలబడే నాయకుడు వైఎస్ జగన్

**– ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**

**గడివేముల, మేజర్‌న్యూస్ :**

ప్రజలకు మాట చెప్పి మాట మీద నిలబడే నాయకుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఓట్ల కోసం అబద్దాలు చెప్పే నాయకుడు చంద్రబాబునాయుడని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దుర్వేసి, కొరటమద్ది, కొర్రపోలూరు, పెసరవాయి, కరిమద్దెల గ్రామాలలో వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిపి రోడ్డుషో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామగ్రామన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ 2019 నుండి వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని పరిపాలనా వ్యవస్థ గ్రామాలలోనే ఉండడంతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ భవనాలు నిర్మించి వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి నేరుగా వాలంటీర్ల ద్వారా అందజేసిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందాన్నారు. అవినీతి లేకుండా ప్రజలకు పథకాలు అందాలంటే మరోసారి వైసీపీ ప్రభుత్వానికి ఓటు వేయాలన్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి డబ్బులను నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమ అవుతుందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను చేసుకుంటే సంక్షేమం, అభివృద్ధి గ్రామాలలో జరుగుతుందన్నారు. రైతులకు కేసీ కెనాల్ నుండి నిత్యం నీటిని అందించమన్నారు. అలగనూరు రిజర్వాయరు పనులను టెండర్లకు పిలిచారని రిజర్వాయరు పనులను పూర్తి చేసి త్వరలో వెలగమాను డ్యాం



రోడ్డుషోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

పనులను కూడా పూర్తి చేయిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మాటలను నమ్మవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఆర్‌బీ. చంద్రశేఖర్‌రెడ్డి, వైసీపీ నాయకులు శ్రీకాంత్‌రెడి ఎల్లారెడ్డి, డాక్టర్ నిరంజన్‌రెడ్డి, రాజారెడ్డి, రాంమద్దిలేటిరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు శివరాంరెడ్డి, గని ఆనందరెడ్డి, గని ప్రతాపరెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, దస్తగిరిరెడ్డి, మధుసూదన్ గుప్త, నంద్యాల వెంకటేశ్వర్లు, దేశం సంజీవరెడ్డి, సింగిల్ విండో అధ్య షుడు చంద్రశేఖర్‌రెడ్డి, రఘుమాధవరెడ్డి, సి.వి. రమణయ్య,కత్తి శ్రీధర్, ఎంపీటీసీ మహేశ్వరరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, మేఘునాథ్‌రెడ్డి, కరిమద్దెల పుల్లయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనాన్ని గెలిపించేందుకే జగనన్న నవరత్నాలు

**– వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి**



చాబోలులో ప్రసంగిస్తున్న శిల్పా రవి చిత్రంలో జనార్ధన్‌రెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**

పేదల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వమని, వైసీపీ అధ్యక్షులు జగనన్న జనాన్ని గెలిపించేందుకు నవరత్నాలు ప్లస్ పథకాలతో వస్తున్నారని నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం నంద్యాల మండలం చాబోలు గ్రామంలో ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి తనయుడు పోచా జనార్ధన్‌రెడ్డితో కలసి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న జనాన్ని మరోసారి గెలిపించేందుకు మరింత అభివృద్ధి, సంక్షేమం అందించేందుకు నవరత్నాలు ప్లస్ పథకాలను మేనిఫెస్టోలో పొందు పరిచార న్నారు. గతంలో ఇచ్చిన హామీలను 90 శాతం నెరవేర్చామన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా కొంత కాలం సూపర్ సిక్స్ అంటూ ప్రజల వద్దకు వెళ్లారని, ప్రస్తుతం టీడీపీ మేనిఫెస్టోలో ఆచరణకు సాధ్యం కాని పొందు పరచి మరోసారి మోసానికి తెరలేపారని అన్నారు. చంద్రబాబు బూటకపు మాటలను గ్రహించాలని ప్రజలకు చేశారు. జగనన్న ధైర్యం, విశ్వసనీయత ఉన్న నాయకుడన్నారు. ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిన్నయ్య, సర్పంచు కడియం మౌనిక తిమోతి, నగనందరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మహేష్, శ్రీనివాసులు, విశాల్‌రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**జెండాలు జతకట్టిన పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పండి**
**– ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి**

జెండాలు జత కట్టిన పార్టీలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఊడుమాల్పురం, ఆటో నగర్, వెంకటేశ్వరపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆటోనగర్‌లో ఆయనకు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరవేసేందుకు సిద్ధం కావాలన్నారు. రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం రెండవసారి వైసీపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆటో నగర్ యూనియన్ ప్రెసిడెంట్ జాకీర్ హుస్సేన్, యూసఫ్, నంద్యాల పట్టణ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, ఆదిల్, బొమ్మల తిక్కారెడ్డి, కాశిరెడ్డి, మురళీధర్‌రెడ్డి, గట్టం విజయభాస్కర్‌రెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రఘురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సురేంద్రారెడ్డి, శేషన్న, ఓబులపతి, నాగమద్దిలేటి, చెరుకు ఈశ్వరయ్య, ఫరూక్, శంకర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నంద్యాలకు మంచి చేసిన శిల్పా రవిని గెలిపించండి**
**– మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి సతీమణి రమాదేవి**

నంద్యాల నియోజకవర్గ ప్రజలు మంచి చేసిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సతీమణి రమాదేశి కోరారు. మంగళవారం నంద్యాల మండలం గుంతనాల గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైఎస్సార్సీపీ అభివృద్ధి, సంక్షేమ కరపత్రాలను అందజేశారు. రమాదేవి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేశారన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించేందుకు మరో అవకాశాన్ని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపం రెడ్డి, సురేంద్రా రెడ్డి, గాలి రాజారెడ్డి, గాలి పుల్లారెడ్డి, నాగేంద్ర గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, వేణుగోపాల్, మోహన్, రామచంద్రారెడ్డి, రాజేష్, వైసీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే, పోచా జనార్ధన్‌రెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రమాదేవి

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం – టీడీపీ నాయకులు

**ఆస్పరి, మేజర్ న్యూస్ :**

వైకాపా పాలనలో అభివృద్ధి శూన్యమని, టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ మండల ఇంచార్జీ అమరేష్ గౌడ్, మాజీ ఎంపిపి కృష్ణ యాదవ్‌లు అన్నారు. మంగళవారం బైలు పత్తికొండ, గార్లపెంట, పుట్టకలమర్రి, వలగొండ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్, ఎంపి అభ్యర్థి నాగరాజులకు సైకిల్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లకు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ గోవిందప్ప, సంజన్న, బత్తిన జీవన్ కుమార్, సుదర్శన్, సతీష్ కుమార్, రాజశేఖర్, ఆంజనేయ, రమణయ్య, జగ న్నాథ్‌రెడ్డి, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దహ్యాటలో తండ్రి విజయం కోసం తనయుడు ప్రచారం



పెద్దహ్యాట గ్రామంలో తండ్రి కోసం ప్రచారం చేస్తున్న తనయుడు

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**

హొళగుంద మండలం పెద్దహ్యాట గ్రామంలో తండ్రి టీడీపీ ఆలూరు ఎమ్మేల్యే అభ్యర్థి వీరభద్రగౌడ విజయం కోసం తనయుడు గిరిమల్లేశ్‌గౌడ మంగళవారం ఇంటింటా తిరగి ప్రచారం చేశారు. టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వ హయంలో చేసింది ఏది లేదని ప్రజలు ప్రతి విషయానికి ఇబ్బందులు పడ్డారని చెప్పారు. వచ్చేదే టీడీపీ ప్రభుత్వం అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవుతారని అన్నారు. ఈ సారీ నాన్న వీరభద్రగౌడను ఎమ్మేల్యేగా గెలిపిస్తే గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చే యడం జరగుతుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యాక్రమంలో గ్రామ నాయకులు సోమశేఖర్‌గౌడ,రాచయ్యస్వామి,దానప్ప,వీరారెడ్డి,బికే. వీరేశ్,చంద్ర,నాగరాజు ,రాము,నాగప్ప,రామలింగ,మల్ళి,వీరబద్ర,శ్రీకాంత్,ఆదివప్ప,ఎర్రిస్వామి,శివబసవ పాల్గోన్నారు.

## వైసీపీ నాయకులు గడప గడప ప్రచారం



సర్పంచ్ చలువాది రంగమ్మతో కలిసి ప్రచారంచేస్తున్న శ్రీరాములు

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**

హొళగుందలో మంగళవారం వైసీపీ నాయకులు గడప గడప ప్రచారం చేశారు. వైసీపీ ఆలూరు స్థానం అభ్యర్థి వీరుపాక్షి సోదరుడు శ్రీరాములు గ్రామంలో పలు విధులలో తిరిగి కరపత్రాలను అందించి వైసీపీకే ఓట్లు వేసి అభ్యర్థిని గెలిపించాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి జరగుతుందని చెప్పారు. కలబోల్లి మాటాలను చెప్పే కూటమి పార్టీలను నమ్మి మోసపోవద్దు అని ప్రజలకు తెలియజేశారు. ఎస్సీ కాలనిలో సర్పంచ్ చలువాది రంగమ్మ,భర్త ఉలిగెప్పను కలిసి శ్రీరాములు ప్రచారం చేశారు. ఈ కార్యాక్రమంలో పార్టీ నాయకులుం,కార్యాకర్తలు పాల్గొన్నారు.

## మరోసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా – ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :**

జగనన్న పాలనలో నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే శ్రీదేవి పేర్కొన్నారు. మంగళవారం మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, ఎంపిపి నారాయణదాస్, సర్పంచు కొమ్ము దీపిక, వైస్ సర్పంచు కళావతి, బీసీసెల్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే హోసూరు రోడ్డు, రామదాస్ నగర్, లక్ష్మీ థియేటర్ వెనుక భాగంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగన్ పాలనలో వాలంటీర్లను తీసుకొచ్చి ఇంటింటికెళ్లి సంక్షేమ పథకాలను చేరవేశామని, సంక్షేమ పాలన అందించా మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ నీలకంట, లలిత, రామచంద్ర పాల్గొన్నారు.



ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే

సూర్య



# రైతులకు అండగా టీడీపీ

- నంద్యాల నియోజకవర్గంలో వైసీపీ కనుమరుగు
- ఒంటెలగల, చింగకుంట్ల ప్రజాగళం సభలో ప్రసంగించిన ఎన్ఎండీ ఫరూక్

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :** అన్నదాతకు టీడీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నంద్యాల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల తరువాత నంద్యాలలో వైసీపీ కనుమరుగు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఒంటెలగల గ్రామ టీడీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వీరారెడ్డి, మల్లికార్జున, సుధాకర్ మరియు చింతకుంట్ల గ్రామ టీడీపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, పరమేశ్వర రెడ్డి, శివ కేశవరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, భీమా శంకర్ రెడ్డి, కామేశ్వర్ రెడ్డి, గుడిపాటి శ్రీను, యామ శ్రీనివాస్ రెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డితో కలిసి ఎన్ఎండీ ఫరూక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేయబోయే సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు రైతులకు పూర్తిస్థాయిలో మేలు జరిగిందని, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను పట్టించున్న నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనే పరిస్థితిలో ప్రభుత్వం లేదని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వంలో ఉన్నపుడు రైతులకు మద్ధతు ధర లభించిందని, నేడు పంటలు అమ్ముకునే పరిస్థితే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వంలో రైతులకు పూర్తిగా అన్యాయం జరిగిందని, మరో నెల రోజుల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు న్యాయం చేస్తామని హామినిచ్చారు. రైతులు అధైర్య పడవద్దని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతాంగ సమస్యలపై దృష్టి సారిస్తామని హామినిచ్చారు. టీడీపీ ప్రకటించిన మానిఫెస్టో ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతుందన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి ఫరూక్

**వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక:** ఒంటెలగల గ్రామ వైసీపీ నాయకులు మల్లికార్జున, వేణు, సి.మధ వ, అప్పపోగు సురేంద్ర, అప్పపోగు నాగేశ్వరావు, నీలి కిరణ్, ప్రతాప్, రాజు, దేవరాజు, సుబ్బరాయుడులతో పాటు 50మంది వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మానిఫెస్టో పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ లో చేరారు. అధికారంలోకి వస్తేనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని గ్రహించి వైసీపీని వీడి మాజీ మంత్రివర్యులు నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. అనంతరం ఒంటెలగల గ్రామంలో ప్రమాదవశాత్తు బైక్ పైనుంచి క్రిందపడి చికిత్స తీసుకుంటున్న రవీంద్రబాబు, రాజేష్‌లను పరామర్శించారు.

# నంద్యాలలో తెదేపా జెండా ఎగురవేస్తాం

- ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి
- ప్రజా మ్యానిఫెస్టోకు అనూహ్య స్పందన
- నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల, మేజర్‌న్యూస్‌బ్యూరో :** నంద్యాలలో టీడీపీ జెండా ఎగరడం ఖాయమని ఎంపి అభ్యర్థి బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం సాయంత్రం 4వ వార్డుకు చెందిన మాధవరావు, నాగేశ్వరరావు, దుర్గా, మధు కిరణ్, ప్రణీత్, సాయి, ప్రసాద్, శ్రీనివాస్, రంగసాయిలతోపాటు 300 కుటుంబాలు కూటమి పార్టీలో చేరాయి. టీడీపీ, జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్, శ్రావణ్, పబ్బతి రవి ఆధ్వర్యంలో తెదేపాలో చేరారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాతిరెడ్డి తులసిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నంద్యాల పరిశీలకుడు పోతురాజు రవికుమార్, ఫిరోజ్, శబరిలు హాజరయ్యారు. ఫిరోజ్ మాట్లాడుతూ తెదేపా ప్రజా మ్యానిఫెస్టోకు అనూహ్య స్పందన వచ్చిందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు మంచి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్‌రెడ్డి, ఇస్మాయిల్, సందీప్, నగేష్, సురేష్, కేథార్, షబ్బీర్, అశోక్, చంటి, సుమన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్ఎండి ఫిరోజ్

### సైకిల్ గుర్తుపై ఓటు వేసి చరితమ్మను

# భారీ మెజార్టీతో గెలిపించండి

## నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** సైకిల్ పై మీ రెండు ఓట్లు వేసి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరీ చరిత రెడ్డిని ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాల్వ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమని త్రాగడానికి నీరు కూడా అందించలేని స్థితిలో ఉన్నారని గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని చంద్రబాబు నాయుడుని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుంటే యువతకు ఉద్యోగ అవకాశాలు గ్రామాల అభివృద్ధి చెందుతాయని ఈ ఐదేళ్లలో వైసీపీ నిరంకుశ పాలనను గమనించాలని ప్రజలకు తెలియజేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాల గురించి తెలియజేస్తూ మహిళలకు పెద్ద పీట వేయడం జరుగుతుందని ప్రజలకు తెలియజేశారు సూపర్ సిక్స్ పథకాల బుక్లెట్ అందజేస్తూ ముందుకు వెళ్లారు . ఈ కార్యక్రమంలో కాల్వ టిడిపి నాయకులు రజాక్ ఖాదర్ బాషా, జీ శాలు భాష గోకారి భాష సుల్తాన్ మియ్య సలాం టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఓటర్ స్లిప్‌లను 4 రోజులలోపు పంపిణీ చేయాలి

## పెన్షన్ కొరకు సచివాలయం వద్దకు రావలసిన అవసరం లేదు

### జిల్లా కలెక్టర్ డా జి.సృజన



**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఓటర్ స్లిప్ లను 4 రోజులలోపు పంపిణీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డా జి.సృజన సంబంధిత అధికారులను టెలీ కాన్ఫరెన్స్ లో ఆదేశించారు. మంగళవారం ఉదయం ఓటర్ స్లిప్ డిస్ట్రిబ్యూషన్, పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు, ఈవిఎమ్ కమిషనింగ్, పెన్షన్ పంపిణీ తదితర అంశాల పై రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ స్లిప్ లు ప్రింట్ అయి సంబంధిత అధికారుల వద్దకి ఈరోజు చేరిపోతాయని, వీటిని 4 రోజుల్లోపు పంపిణీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. ఓటర్ స్లిప్ లు ఇచ్చే సమయంలో ఏ పోలింగ్ కేంద్రంలో, ఏ సీక్వెన్స్ లో వారి ఓటు ఉందనే విషయాన్ని తెలియచేస్తే ఓటర్లకు గందరగోళం లేకుండా ఉంటుందని కలెక్టర్ సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. ముఖ్యంగా కర్నూలు, పాణ్యం, ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు పోస్టల్ బ్యాలెట్ లు ఎక్కువగా ఉన్నాయన్నారు.. అందుకు తగిన విధంగా కౌంటర్ లను ఏర్పాటుతో పాటు నోడల్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకొనుటకు వచ్చే వారిని ఏ విధంగా గుర్తించాలి, బ్యాలెట్ ఏ విధంగా ఇవ్వాలి, పోలింగ్ అనంతరం వారిని ఏ విధంగా బయటికి పంపించాలనే డ్రై రన్స్ 2, 3 సార్లు చేసుకోవాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. పెన్షన్ కొరకు ఏ ఒక్కరు కూడా సచివాలయం వద్దకు రావలసిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని అర్బన్ ప్రాంతాలలో, గ్రామాల్లో దండోరా రూపంలో తగిన ప్రచారం చేయించాలని సంబంధిత ఎంపిడిఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఎవరికి పెన్షన్లు ఇంటి వద్దకు వెళ్లి ఇవ్వాలి, ఎవరికి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలి అనే వివరాల జాబితాలను పంపడం జరిగిందన్నారు. వాటిని సచివాలయాల్లో ప్రదర్శించాలన్నారు. ఈకార్యక్రమంలో పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము నాయక్, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల స్లిప్పుల పంపిణీని వేగవంతం చేయండి

**– జాయింట్ కలెక్టర్ నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాహుల్ కుమార్‌రెడ్డి**



ఓటరు స్లిప్‌ల పంపిణీని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఓటర్ స్లిప్పులు పంపిణీని వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నంద్యాల పట్టణం ఎన్జీఓస్ కాలనీ 162, 163, 164 పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్ స్లిప్‌లు పంపిణీ చేస్తున్న కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఇంటింటికి ఓటర్ స్లిప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. స్లిప్‌ల పంపిణీలో అలసత్వం లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలందరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఓటు హక్కును ప్రతి ఓటర్ సద్వినియోగం చేసుకొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని జాయింట్ కలెక్టర్ వివరించారు.